అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వాం తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు అమృతాంజనము -60- సంవత్సరముల సేవచే పేరొందినది!

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 42. సంచిక 139 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 19-8-1955 Reg. No. M. 1118 4 పేజీలు 1 అణా.

గోవాపై విదేశీ ఆధిపత్యం ఎంతోకాలం సాగదు

సత్యాగ్రహుల విజృంభణ

నేడు మరో జట్టు ప్రయాణం

పోరాటం కొనసాగి తీరుతుందని అఖిలపక్షసంఘ కార్యదర్శి ప్రకటన

బెల్గాం, ఆగస్టు 18: గోవాపై భారతీయ సత్యాగ్రహోద్యమం తిరిగి విజృంభిస్తున్నది. నేడు సత్యాగ్రహుల జట్టు మళ్ళీ సరిహద్దులుదాటి గోవాలోకి ప్రవేశిస్తున్నది.

ఆగస్టు 15 తేదీన, ప్రయాణ సౌకర్యాలులేక, గోవాసరిహద్దు చేరుకోలేకపోయిన సత్యాగ్రహులు యీ కొత్త జట్టులో ఉంటారని, అఖిలపక్ష గోవా విమోచనసంఘం యివాళ ప్రకటించింది.

గోవా విమోచనకు, యికముందు తీసుకోవలసిన కార్యక్రమం గురించి, యీ సంఘం యింకా ఎట్టి నిర్ణయం తీసుకోలేదు. ఆగస్టు 15 న తేదీన జరిగిన సంఘటనలపై ప్రభుత్వధోరణి, ప్రజల వైఖరి, ప్రపంచ అభిప్రాయం అవగాహన చేసుకొనిగాని, భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుకోబోము, అని ఆ సంఘ కార్యదర్శి శ్రీ తిలక్ చెప్పారు.

పోలీసువారంటాడు, అంతమందిని అదుపుచేయడం పోర్చుగీసువాళ్లు కాల్చి చంపినప్పటికీ, మళ్లీ యింకోజట్టును పంపుటకు యివాళ నిర్ణయించాము అంటే, పోరాటాన్ని తుదకంటా కొనసాగించాలనే కృతనిశ్చయం, స్పష్టమౌతుంది అని శ్రీ తిలక్ అన్నారు.

భారతీయ కాంగ్రెసు సత్యాగ్రహోద్యమం అధ్యక్షుడు శ్రీ పీటర్ అల్వారిస్ కూడా యిదేమాదిరి ప్రకటన చేశారు. అఖిలపక్ష గోవా విమోచన సంఘము గోవా జాతీయకాంగ్రెసు, యివాళ యీ నిర్ణయం చేయడం విమోచనసంఘ సభ్యులు, గోవా జాతీయ కాంగ్రెసు సభ్యులు ఉద్యమ నిర్వహణ విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నారనడానికి నిదర్శనం అని ఆయన అన్నారు.

గోవా విమోచన సంఘ సమావేశానికి, ఆహ్వానంపై వచ్చి పాల్గొన్న ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ ఎన్. ఎం. జోషీ మాట్లాడుతూ, "సత్యాగ్రహులు ఎంతో సమానం ప్రదర్శించి అహింసాయుతంగా ప్రవర్తించారు. సత్యాగ్రహం తప్పక్రోవలు తొక్కుతుందన్న పంతేయం యీ కమిటీలో ఎవ్వరికీ ఉండనక్కరలేదు. అహింసా సిద్ధాంతావలంబకులు, ఇక తిమవంతు బాధ్యతలను స్వీకరించి, శాంతియుత సత్యాగ్రహపద్ధతులద్వారా గోవా సమస్యను పరిష్కరించి, దేశగౌరవాన్ని ప్రతిష్ఠను ఉద్ధరించాలి" అని అన్నారు.

శనివారం మహాప్రస్థానంలో యెంతమంది సత్యాగ్రహులు పాల్గొంటారో ఎన్నిచోట్ల సరిహద్దులు అతిక్రమిస్తారో జరిగి తెలియదు.

దాదాపు 200 మంది సత్యాగ్రహులు బెల్గాంనుంచి, 70 మైళ్లు దూరం కాలినడకన బయలుదేరి ఈ ఉదయం సావంతవాడకు చేరారు. వీరు చేరిన తర్వాత మరో 50 మంది పైచిలుకు వాలంటీర్లు, బెల్గాంనుంచి బయలుదేరి సావంతవాడకు చేరారు. ఈ జట్టు నాయకుడు శ్రీ ఎం. ఆర్. ధండావతే (బి. ఎస్. పి.)

సత్యాగ్రహ యాత్రామార్గం

తోరణ వర్షంలో తడుస్తూ, కాళ్లు బొబ్బలెక్కినా లెక్కచేయకుండా దుర్గమపథాలగుండా యీ ఉదయం సహ్యాద్రి పర్వతశ్రేణి దాటారు. శారీరకంగా డస్సినా, మనోధృతి యేమాత్రం తగ్గలేదు. కొందరూ త్రోవ వెంట దొరకిన కర్రల ఆసరాగా నడక సాగించారు. వీరిలో 44 ఏళ్ల వయస్సుగల శ్రీమతి చందా బాయి ఒకరు. ఈమె పైపూరు. త్రోవపొడుగునా గ్రామస్థులు యీ సత్యాగ్రహులను సత్కరించారు. మిన్నువిరిగి మీదపడినాసరే, గోవాలో ప్రవేశించి తీరుతారు అని జట్టునాయకుడు అన్నారు.

తిండీ నీళ్లకు స్వస్తి

50 ఏళ్ల పంజాబీసాధు బర్గం బాబా తిండి నీళ్లు గూడా లేకుండా 36 గంటలలో 70 మైళ్లు నడిచి నిన్నరాత్రి సావంతవాడ చేరాడు. జట్టు నాయకుడగు శ్రీ దండావతి భార్య సమీల గూడా సత్యాగ్రహంలో మగని వెంట

4 వ పేజీ చూడుడు

విజ్ఞప్తి

గోవా స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన సత్యాగ్రహుల సంస్మరించుటకు, వారి మరణమునకు సంతాపము తెలుపుటకు నేడు నగరంలో హర్తాల్ జరిగినది. మా కార్యాలయం కూడా పూర్తిగా పని చేయలేదు. అందువల్ల చాలా కొద్ది మంది తో పని జేసి ప్రధానమైన వార్తలను పాఠకులకు అందజేయడానికి ప్రయత్నించితిమి. పాఠకులు, మా అదుపులో లేని పరిస్థితులవల్ల కల్గిన ఈ అసౌకర్యానికి అన్యథా భావింపకుందురు గాక.

మేనేజరు.

గోవా రామం

(ఆరుద్ర)

జైయ్ జైయ్ ధ్వానం
జెండా తప్ప.....
చేత ఆయుధం లేదు!
దీక్షా వస్త్రం బిరుసే తప్ప
వంటిని కవచం లేదు!
మృత్యుముఖంలో ముందడుగేసీ
సత్యాగ్రహులే సాగు.

* * *

కుర్చీమీదను కూర్చొనిరాజసి
పెద్ద తుపాకీ పేలిస్తే...
అగ్నివర్షమే కురిపిస్తే...
అదరక బెదరక ధైర్యం చెదరక
అడుగిడ రామం గోవాలో!
అడుగిడ మన పరదేశంలో!

* * *

గోవా రామం! గోవా రామం!
చేసెను ఉత్తమ త్యాగం!
గోవా రామం! గోవా రామం!
స్వతంత్రేచ్ఛకే ప్రాణం!
గోవా రామం ఇంకా చేయును
స్వతంత్ర శంఖారావం!

* * *

ఓరీ బుజతకీచు!
మా రామం కోడె త్రాచు!
కాటు వేయనని మాటిచ్చాడు
కావున ప్రాణం బలి ఇచ్చాడు!

పడగలువిప్పిరి యావదాంధ్రులు
పట్టిరి నీపై పగ!
ఢిల్లీ పెద్దకు బద్దులు
లేదా చూడగలరు నీ పాగలు!

* * *

వీడిపోవరా గోవా!
ఎత్తర తిన్నగ నావ!
ఒక్కడు కాదురా రామం
ముక్కోటి మంది దారక్తం!
ముక్కోటి నా బలగం?
ముష్టెఫ్కోట్లా జనం!
ఒక్కుమ్మడిగా లేస్తే
ఎక్కడి రా నీహతం?

* * *

దాస్య విముక్తికి జీవన రక్తికి
నూరేళ్లది పోరాటం.
పర రాజ్యం ఒక అంగుళమైనా
సాగించెదం మా ఆరాటం!
జండా నింగిని ఎగిరే కాలం
జీవించును మా రామం!

ఇంకొక ఆంధ్ర విద్యార్థి బలి

చాపరాల జగన్మోహనరావు

విజయవాడ, ఆగస్టు 17: ఆగస్టు 15 వ తేదీ సత్యాగ్రహంలో, విజయవాడ విద్యార్థి మరొకరు శ్రీ చాపరాల జగన్మోహనరావును, పోర్చుగీసు కిరాతకులు నిలువునా కాల్చి చంపివేశారు. ఇతడు ఎస్. ఆర్. ఆర్. కళాశాలలో ఇంటర్మీడియేట్ విద్యార్థి శ్రీ జగన్మోహనరావు వయస్సు 20ఏళ్లు. దొండపాడు గ్రామస్థులు శ్రీ సుబ్బారావుగారి పుత్రులు ఈ జట్టులో అబ్దుల్ అజీజ్ ఖాన్ తీవ్రంగాను, మిగతా విద్యార్థులు స్వల్పముగాను గాయపడ్డారు.

మిగిలిన విద్యార్థులు రేపు ఉదయం తిరిగివస్తున్నారు.

ఆంధ్రలో హర్తాళ్

కర్నూలు

కర్నూలు, ఆగస్టు 18: ఇక్కడ ఉస్మానియా కళాశాల విద్యార్థులు 300 మంది గోవా సత్యాగ్రహుల మృతికి సానుభూతి సూచకంగా, కళాశాలకు వెళ్ళకుండ సమ్మెచేశారు.

ఉదయమే విద్యార్థులు ఊరేగింపుగా బయలుదేరి గోవాను తక్షణం భారత సమాఖ్యలో కలిపివేయాలని నినాదాలు చేసుకొంటూ తిరిగారు. గోవాలో సత్యాగ్రహులపై అధికారులు అవలంబిస్తున్న ముష్కర విధానాలను తీవ్రంగా నిరసించారు.

నర్సాపురం

నర్సాపురం, ఆగస్టు 18: ఇక్కడ వివిధ పాఠశాలల విద్యార్థులు గోవా సత్యాగ్రహుల మృతికి సంతాప సూచకంగా తెరగతులకు వెళ్లకుండాని సమ్మె చేశారు. పట్టణమంతా హర్తాళ్ జరిగింది. కాఫీహోటళ్ళు, కూరగాయల అంగళ్లు సినిమాలుగూడా మూసివేశారు. అరగంటసేపు బస్సుల రాకపోకలు ఆగిపోయినవి. విద్యార్థులు నల్లజెండాలు చేతపుచ్చుకొని పట్టణంలో వూరేగింపు చేశారు. సాయంత్రం బహిరంగసభలో పోర్చుగీసు అధికారుల కిరాతకాన్ని కర్కశత్వాన్ని తీర్మానించారు.

భీమవరం

భీమవరం, ఆగస్టు 17: నిన్న కళాశాల విద్యార్థులు హర్తాళ్ జరిపివుండనుయివాళ, హైస్కూలు విద్యార్థులు గూడా హర్తాళ్ జరిపారు. పోర్చుగీసు వాళ్లు గోవా వదలిపోవాలి అని నినాదాలు చేసుకొంటూ పట్టణవీధుల్లో ఊరేగి, హోటళ్లను, దుకాణాలను మూయించివేశారు. పరిస్థితి మరీ అదుపు దప్పడంచేత, కోర్టులలోనూ, కార్యాలయాలలోనూ కొంతసేపు పనిని నిలిపివేయవలసి వచ్చింది. లూటీలు అవీ ఏమీ జరగడానికి వీలులేకుండా బ్యాంకులవద్దగట్టిబందోబస్తూ ఏర్పాటుచేశారు. న్యాయవాద సంఘంవారు, అచ్యుత రామయ్యగారి అధ్యక్షతన అవసర సమావేశం జరిపి, సత్యాగ్రహులయెడ సానుభూతి ప్రకటిస్తూ గోవాప్రభుత్వం ప్రజల కోర్కెలను అంగీకరించి వైదొలగాలని కోరుతూ తీర్మానం చేశారు.

బందరు

బందరు, ఆగస్టు 18: జాతీయ కళాశాల విద్యార్థులు నిన్న ఉదయం కళాశాలకు వెళ్లడం మాని, గోవా సత్యాగ్రహులపట్ల సానుభూతి సూచకంగా సమ్మెచేశారు.

పాలాజార్ ప్రభుత్వకవళంచాలి" అని నినాదాలు చేసుకొంటూ, పట్టణ వీధుల్లో ఊరేగారు. ఒక విద్యార్థినితో సహా హిందుకళాశాల విద్యార్థులు 19 మంది పోర్చుగీసు అధికారుల దారుణ హింసాకాండపట్ల తీవ్ర నిరసన సూచకంగా యివాళ నిరాహారదీక్ష పూనారు. విద్యార్థులు రు 20/లు వసూలుచేసి గోవా విమోచన సమితికి పంపారు.

సాయంత్రంపురమందిరంలో హిందూ కళాశాలవిద్యార్థి యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణగారి అధ్యక్షతన సభ జరిగింది. హిందూకళాశాల విద్యార్థులు డజనుమంది సభలో మాట్లాడారు. విజయవాడ విద్యార్థి 'రామం' గోవా సత్యాగ్రహంలో మరణించినందుకు సంతాపం, అతని కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ తీర్మానించారు.

3 వ పేజీ చూడుడు

ప్రజలు స్థయిర్యాన్ని కోల్పోరాదని

రాష్ట్రపతి హితోక్తి

పోర్చుగీసులు ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల నవగాహన చేసుకోలేదు

కర్నూలు, ఆగస్టు 17: "గోవాలో పోర్చుగీస్‌వారు తిష్ఠవేసివుండడం ఇక అట్టే కాలం సాగదు. ప్రస్తుతం ఏర్పడిన తాత్కాలిక ప్రతిబంధకానికి గోవాప్రజలు తమ స్థైర్యాన్ని కోల్పో నవసరంలేదు" అని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు అభయ మిచ్చారు,

"నేటి పరిస్థితుల పోకడను పోర్చుగీస్ ప్రభుత్వం ఏ మాత్రం అవగాహన చేసుకున్నా, తమ ఆక్రమణక్రింద వున్న భారత భూభాగం భవిష్యత్తు ఏవిధంగా వుంటుందనే విషయంలో అక్కడి పాలకులు ఏమాత్రం సందేహాన్నీ పెట్టుకోవలసిన పనిలేదు," అని కూడా రాజెన్‌బాబు ఇక్కడ జరిగిన సన్మానం సందర్భంలో వివరించారు.

"సత్యాగ్రహులపై కాల్పులు సాగించినందువల్ల భారత సేనాన్ని తప్పుదారి పట్టించడానికి వీలుంటుందనీ, అపసవ్యమైన చర్యకు ఉపక్రమించేట్లు ఉత్సాహపరచవచ్చుననీ పోర్చుగీసు ప్రభుత్వం భావిస్తున్నట్లయితే, అది పూర్తిగా పొరపాటు పడుతున్నదనే చెపుతున్నాను", అన్నారు.

"గోవా ప్రజలు కష్టాలను ఎదుర్కోవలసి వస్తున్నది. అదేమీ ఆశ్చర్యజనకమైన విషయం కాదు. వారు నిర్వహించవలసిన కార్యభారం సులభమైనది కాదు. ఇది వరకు బ్రిటిష్‌వారిపై స్వాతంత్ర్య సమరం సాగించినప్పుడు అనేక సందర్భాలలో భారతీయుల సత్యాగ్రహోద్యమాన్ని మధ్యలో నిలిపివేయవలసి వచ్చిన సంగతి తెలిసిందే."

గోవా ఉద్యమంలో మరణించినవారి కుటుంబాలకు సానుభూతి తెలియజేసినప్పుడు రాజెన్‌బాబు ముఖంలో కంఠస్వరంలో చాలా ఆవేదన, బాధావ్యక్తమైనవి.

"ఈ వ్యవహారాలలో మనకు కొంత అనుభవం వున్నదనే అనుకుంటున్నాము. ఇక పద్ధతిలో బ్రిటిష్‌వారిని ఎదుర్కొనడం జరిగింది. పోర్చుగీస్ ప్రభుత్వం అతి త్వరలోనే పరిస్థితిని సాకల్యంగా పునఃపరిశీలన చేసుకుంటుందనే విషయంలో నాకెట్టి సందేహమూ లేదు.

గోవాప్రజల కోర్కెలకు పోర్చుగల్ లొంగి తీరాలి. భారత భూభాగాలను మాతృదేశానికి అప్పగించి తీరాలి."

లిస్బన్‌కు అవగాహన శక్తిలేదా?

మనదేశం స్వతంత్రమై ఎనిమిది సంవత్సరాలైనప్పటికీ, మన భూభాగంలో గోవా ప్రదేశమంతభూమి ఇప్పటికీ విదేశీయుల ఆక్రమణ క్రిందే వుండిపోయింది. ఇదే పోర్చుగీస్ పాలనక్రిందవున్న గోవా. స్వాతంత్ర్యవాంఛను వ్యక్తీకరించిన కారణం చేత ప్రజలు కారాగార శిక్షలకు గురి అయి, తుపాకి గుండ్లకు బలికావడం—ముఖ్యంగా 1955 లో సైతం ఇవి జరగడం—చాలా ఆశ్చర్యకరమైన విషయాలుగా తోచకమానవు. గోవా వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రపతి రాజెన్‌బాబు ఇంకా ఇలా అన్నారు:

"ఇన్ని అకృత్యాలు చేస్తున్న ఈ గోవాప్రభుత్వానికి సలహాదారులెవరనీ, పరిస్థితులను అవగాహన చేసుకోశక్తి ఈ గోవా ప్రభుత్వానికి ఏమాత్రం లేదా అనీ ఎవరికైనా ఆశ్చర్యం కలుగకమానదు.

సత్యాగ్రహ వీరులకు జోహార్లు

ఇతర కార్యక్రమాలన్నిటిలో మాదిరిగానే సత్యాగ్రహ కార్యక్రమంలో కూడా మార్పులు సహజం. 1920 లో బ్రిటిష్‌వారిపై సత్యాగ్రహం ప్రారంభించినప్పుడు, అహింసాత్మక ఉద్యమం ద్వారా మనకోర్కెలను వారు మన్నించేట్లు చేయడం అసంభవమవుతుందేమోననిమనలో చాలామందిభావించారు. ఇంతేకాదు. ఏదో ఒక కారణం మీద సత్యాగ్రహోద్యమాన్ని విరమించవలసి వస్తుందేమోకూడా. ఇదేవిధంగా గోవాప్రజలు కూడా తాత్కాలికంగా ఇప్పుడుఅంతరాయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. ఇంతమాత్రంచేత వారు తమ స్థైర్యాన్ని కోల్పోకూడదు. సత్యాగ్రహోద్యమంలో రెండుగోజుల క్రితం ప్రాణాలర్పించిన వీరులకు జోహార్లు; వారి కుటుంబాలకు, కారాగార బద్ధులయినవారి కుటుంబాలకు ఇదే నా హృదయపూర్వక సానుభూతి."

మృత్యు సొరంగ నిర్వాహక సైన్యం

భారత దేశంలోకి దురాక్రమణ

బెల్గాం, ఆగస్టు 18: గోవా సత్యాగ్రహులను ఆగస్టు 15 నాడు మృత్యు సొరంగంలో (కాసిల్‌రాక్ వద్ద పడవ సొరంగం) పెట్టి కాల్చిచంపడానికి, ముఖ్యంగా సత్యాగ్రహులకు దొవచూప ప్రయత్నిస్తున్న ఆజాద్ గోమంతక దళసభ్యుడు శ్రీ రజనికాంత కేంద్రాను చంపడానికి, భారతి సరిహద్దులలోకి పోర్చుగీసు సైనికులు వచ్చారు.

ఈ విషయమై భారతప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నది.

వందమందే సత్యాగ్రహం చేస్తారు

బెల్గాం, ఆగస్టు 18: మొదట అనుకున్నట్లు 1500 మంది గాక రేపు ఒక వందమంది మాత్రమే బొంబాయి ప్రజాసోషలిస్టు నాయకుడు మధుదండ్వాటే నాయకత్వాన సత్యాగ్రహం చేస్తారు. దండ్వాటే సతి ప్రమీలా దండ్వాటే కూడా భర్త వెంట గోవాలోకి ప్రవేశింప నిశ్చయించింది. కాని ఆ మెను సరిహద్దుకు వెళ్లనివ్వరని విమోచన సంఘ ప్రతినిధి చెప్పారు.

పోర్చుగల్ ప్రభుత్వం గోవన్ల తిరుగుబాటు

మార్గోవాలో 70 మంది అరెస్టు

కొర్వార్, ఆగస్టు 17: గోవాలో ప్రధాన వాణిజ్యకేంద్రం అయిన మార్గోవాలో ఆగస్టు 15 న 36 గురు గోవన్లు సత్యాగ్రహంచేశారు. మార్గోవా స్టేషన్ నుంచి వస్త్ర మార్కెట్ వరకూ ఊరేగింపుతో వెళ్లారు. పోర్చుగీసు ప్రతికూల నినాదాలు చేశారు. మూడు వేల మంది ప్రజలు ఈ ప్రదర్శనలను చూచారు. సత్యాగ్రహులను పోలీసులు విపరీతంగా కొట్టారు. అరెస్టు చేస్తునూ, అరెస్టుకు ముందుకూడా అందర్నీ బాదేశారు. ఈ సత్యాగ్రహంలో 66 సంవత్సరాల వృద్ధుడు జనార్దన్ అనే ఆయన కూడా పాల్గొన్నారు. 1946 లో జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఈయన ఆరు మాసాలు జైయిలుకు వెళ్ళారు.

సత్యాగ్రహం చేసిన వారినే గాక గోవా విమోచనోద్యమం అంటే సానుభూతి చూపుతున్నారని పది మందిని అరెస్టు చేశారు. జీరిలో ఇద్దరు ఉపాధ్యాయిని లున్నారు. బచోలిమ్ లో 20 మంది గోవన్లను అరెస్టు చేసి పాన్జిమ్‌కు తీసుకు వచ్చినట్లు కూడా వార్తలు వచ్చినవి. "పోర్చుగీసు పాలనను అంతమొందించండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేసే కరపత్రాలు విరివిగా పంచిపెట్టారు. ఆగస్టు 18 నుంచి ఇంతవరకూ మార్గోవాలో 70 మందిని అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

పరియాలో మరొక ఆరురు అధికారుల కాల్చివేత

టెహరాన్, ఆగస్టు 18: క్రిందటి వేసవిలో పర్షియాప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రచేశారనే ఆరోపణపై ఇటీవలలో కాల్చివేయబడిన 21 మంది ఉద్యోగులుగాక ఇవాళ మరొక ఆరుగురు ఉద్యోగులను పర్షియా సైనికదళం వారు కాల్చివేశారు.

మరణశిక్ష విధింపబడిన మరొక 44 మంది శిక్షను జీవితాంత కారాగార వాసంగా మార్చివేశారు.

కాంబ్లాంకాలో అల్లర్లు

కాంబ్లాంకా, ఆగస్టు 18: కాంబ్లాంకాలోని అరబ్ ఆవాసంలో కొత్తగా ప్రారంభమైన దౌర్జన్యాల్లో నలుగురు మరణించినట్లు ఏడుగురు గాయపడినట్లు తెలుస్తున్నది.

8 మంది శవాలకు గోవాలోనే దహన సంస్కారం

బెల్గాం, ఆగస్టు 18: భారత స్వాతంత్ర్యోత్సవంనాడు పోర్చుగీసు కాల్పులలో మరణించిన 8 మంది సత్యాగ్రహుల మృతదేహాలకు గోవాలోనే దహన సంస్కారాలు చేశారని, పోర్చుగీసు గవర్నర్ జనరల్ ఉత్తర్వులప్రకారమే యిది జరిగిందని తెలియవచ్చింది.

ఈ 8 మంది సత్యాగ్రహులలో [illegible] కార్నహుక్‌లోనూ, ముగ్గురు డాలోనూ కాల్చి చంపబ[illegible]

పాట్నాలో [illegible]

హైకోర్టు మా[illegible]

పాట్నా, [illegible] తేదీన పా[illegible] కాల్పులు [illegible] లను గురి[illegible] న్యాయమూ[illegible] రాష్ట్ర సమ[illegible] పి. సి. జ్జా [illegible] చెప్పారు.

ప్రధాన నాగ[illegible] శాలను విచారించాల[illegible] టింపబడుతుంది.

చైనాతో దౌత్య సంబంధాలు

టోకియో, ఆగస్టు 17: చైనా-జపానుల మధ్య తిరిగి మామూలు రాయబార సంబంధాలు ఏర్పరచుకోవాలని చైనాచేసిన ప్రతిపాదనను జపాను నిరాకరించిందని జపాను విదేశాంగమంత్రి మనోరూషి షెమిట్సు నేడు నిలేఖరులతో చెప్పాడు.

"చైనా నిర్బంధించినజపానీస్ పౌరులను తిరిగి జపానుకు పంపివేయడం గురించి మాత్రమే జపాను చైనాతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నది. ఇతర విషయాలు చర్చించం" అని స్పష్టం చేశారు.

వి మోచన పూర్తి అయ్యేవరకూ ఈ ఉద్యమం ఆగదు

'క్విట్ గోవా' ఉద్యమానికి పెద్ద ఎత్తున గోవన్ల సన్నాహం

చావో బ్రతుకో తేల్చుకొనాలని నిశ్చయం

బెల్గాం, ఆగస్టు 18: పోర్చుగీసు పరిపాలనను అంతమొందించడానికి గోవన్లు కృతనిశ్చయులై వున్నారు. భారతీయుల సహాయ సహకారాలు పూర్తిగా లభించగలవనే విశ్వాసం పూర్తిగా కల్గింది. భారీ ఎత్తున గోవా అంతటా సత్యాగ్రహం సాగించడానికి గోవన్లు సన్నద్ధమౌతున్నారు. 1942 ఆగస్టులో భారతీయులు "యశోవా, మృత్యోవా" అనే నినాదాలతో స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రారంభించినట్లు గోవన్లు పెద్దపెట్టున ఉద్యమం ప్రారంభిస్తారు. ప్రజల్లో ఆగస్టు 15 కాల్పులు ఆవేశం, ఉద్రేకం కల్గించినవి. గోవా విమోచనం పూర్తి అయి, గోవన్లు సంపూర్ణ స్వాతంత్ర్యం పొందేవరకూ ఈ ఉద్యమం ఆగదు.

22 మంది సత్యాగ్రహుల మృతి: నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18: గోవాలో ఆగస్టు 15 కాల్పులలో 22 మంది సత్యాగ్రహులు మరణించినట్లు పండిట్ నెహ్రూ ఇవాళ లోక్‌సభలో ప్రకటించారు. మొత్తం 225 మంది గాయపడ్డారని, అందు 38 మందికి తగిలిన గాయాలు చాలా తీవ్రమైనవని ప్రధాన మంత్రి చెప్పారు. "ఆచూకీ తెలియని 20 మందిలోనూ పదిమంది తిరిగి వచ్చారు. ఏడుగురు కాల్చి చంపబడ్డారు. ఆచూకీ తెలియని మిగతా ముగ్గురిలో ఒకర్ని పోర్చుగీసు అధికారులు నిర్బంధంలో వుంచినట్లు తెలుస్తున్నది" అనికూడా పండిట్జీ అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ఉప నాయకుడు హీరేన్ ముఖర్జీ దేశంలో జరిగిన సంఘటనలను పురస్కరించుకొని ఒక విరామ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి ప్రయత్నించారు. దేశవ్యాప్తంగా అల్లర్లు జరిగినట్లు వార్తలు లేవని స్పీకరు తీర్మాన ప్రతిపాదనకు అనుమతి నిరాకరించారు.

పండిట్ నెహ్రూ ఈసందర్భంలో ఇలా అన్నారు. "భారత ప్రభుత్వం గోవా విధానాన్ని సభవారూ ఎప్పుడు చర్చించినా వారు సమ్మతమే. ఈ విధమైన చర్చ కొన్నాళ్ళయిన తర్వాత ఎక్కువ ప్రయోజనకరమని నా స్వంత అభిప్రాయం. భారతప్రభుత్వ విధానం ఏమిటో అందరికీ తెలుసును. పరిస్థితులు చాలా ఉద్రిక్తంగా వున్నవి. ఇప్పుడు మనం చర్చిస్తే ఆ చర్చకు వుండివలసిన విలువ వుండకపోవచ్చును. ఏమైనా సభా నిర్ణయానికి నేను బద్ధుడను. ఈ సమస్యపై భారతప్రజల భావాలు ఎలా వున్నవో అందరికీ తెలుసును. కాని ఈ సమస్యా పరిష్కారానికి ఏంచేయాలి అనే విషయమే చిక్కుగా వుంది" అన్నారు. పండిట్ జీ.

డాక్టర్ రామారావు కనిజాళ్లం చర్చ ఎందుకు ఏర్పాటు చేయకూడదని అడిగగా చర్చ ప్రశాంతవాతావరణంలో జరగాలని స్పీకరు సూచించారు.

పరిస్థితులు విషమించిపోక పూర్వమే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోరాదని హీరేన్ ముఖర్జీ వాదించగా ప్రభుత్వం జోక్యం కల్గించుకోవలసిన విప్లవం ఏమీ దేశంలో ప్రజ్వరిల్లలేదని స్పీకర్ అన్నారు.

పాక్ పత్రికలు యదార్థాలు చెప్పటం లేదని విమర్శ

కరాచీ, ఆగస్టు 18: సరిహద్దురాష్ట్రీ రాజకీయ పరిస్థితుల గురించి పత్రికలు ప్రజలకు యదార్థం చెప్పవందుకు గఫార్ ఖాన్ కుమారుడు ఖాన్ అబ్దుల్ వలీ ఖాన్ తీవ్రంగా విమర్శించారు.

"ఇది చాలా ప్రమాదకరం. సమాచారాలకు హేజ రయ్యే వార్తలను పత్రికలు, రేడియో కూడా తెలపడం లేదు. మంత్రులు చేసే ప్రారంభోత్సవాలకు, విందులకు మాత్రం ప్రచారం బాగా ఇస్తున్నారు.

వ్యతిరేక అభిప్రాయాలను సహించలేని కొందరు పెద్దలు ఈ దేశంలో ఉన్నారు. అవి ఎంత గొప్పవైనా, నిజాయితీ గలవైనా కూడ విలువ ఇవ్వరు. పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ ఎలా జరపాలన్న విషయంమీద విభేదాలు కలిగాయి. దీనికోసం గఫార్ ఖాన్‌మీద నింద మోపుతున్నారు. ఇదివరలో ఆయన భారతజాతీయ కాంగ్రెసుతో సంబంధం కలిగి వున్నారని కొందరు ప్రచారం చేస్తున్నారు. దానికీ దీనికీ సంబంధం ఏమిటో నాకు బోధపడటంలేదు.

మాతృదేశ విముక్తికి మహాత్మాగాంధి జవహర్‌లాల్, రాజేంద్రప్రసాదు, ఆజాద్, షేక్ అబ్దుల్లా, వంటి ఉత్తమ పురుషులతో కలిసి పనిచేసిన దుకు, త్యాగాలు చేసినందుకు మేము ఏ మాత్రం సిగ్గుపడడం లేదు. అయినా ఇది వేరే విషయం. దీనికి పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణను వ్యతిరేకించడానికి ముడిపెట్టడం ఏమి సమంజసం? అని వలీఖాన్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రలో విద్యార్థి సమ్మెలు

కాకినాడ

కాకినాడ, ఆగస్టు 18: ఇక్కడ పిఠాపురం రాజా కళాశాల విద్యార్థులు నిన్న ఉదయం కళాశాలకు వెళ్లకుండా సమ్మెచేశారు. ఆ కళాశాల విద్యార్థులు ఇంకా ఇలా అన్నారు:

"ఇన్ని అకృత్యాలు చేస్తున్న ఈ గోవాప్రభుత్వానికి సలహాదారులెవరనీ, పరిస్థితులను అవగాహన చేసుకోశక్తి ఈ గోవా ప్రభుత్వానికి ఏమాత్రం లేదా అనీ ఎవరికైనా ఆశ్చర్యం కలుగకమానదు.

సత్యాగ్రహ వీరులకు జోహార్లు

ఇతర కార్యక్రమాలన్నిటిలో మాదిరిగానే సత్యాగ్రహ కార్యక్రమంలో కూడా మార్పులు సహజం. 1920 లో బ్రిటిష్‌వారిపై సత్యాగ్రహం ప్రారంభించినప్పుడు, అహింసాత్మక ఉద్యమం ద్వారా మనకోర్కెలను వారు మన్నించేట్లు చేయడం అసంభవమవుతుందేమోననిమనలో చాలామందిభావించారు. ఇంతేకాదు. ఏదో ఒక కారణం మీద సత్యాగ్రహోద్యమాన్ని విరమించవలసి వస్తుందేమోకూడా. ఇదేవిధంగా గోవాప్రజలు కూడా తాత్కాలికంగా ఇప్పుడుఅంతరాయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. ఇంతమాత్రంచేత వారు తమ స్థైర్యాన్ని కోల్పోకూడదు. సత్యాగ్రహోద్యమంలో రెండుగోజుల క్రితం ప్రాణాలర్పించిన వీరులకు జోహార్లు; వారి కుటుంబాలకు, కారాగార బద్ధులయినవారి కుటుంబాలకు ఇదే నా హృదయపూర్వక సానుభూతి."

భారత ప్రభుత్వము

ఆహార, వ్యవసాయశాఖ

టెండరు నెంబరు: 'XIV'

ఓయ్యం/ధాన్యం.

20042/55/P-I (XIV)

మద్రాసు, మైసూరు, ఆంధ్ర, తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రాలలోని సెంట్రల్ రిజర్వు గోదాములలో ఈ క్రింద వివరించిన ప్రకారం ఉన్న ఓయ్యము/ధాన్యం కొనువారల నుండి రీజనల్ డైరెక్టరు (ఫుడ్) గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మద్రాసు, వారు సీలువేసిన టెండరులను కోరుచున్నారు.

మద్రాసు నగరం	500 టన్నులు.
మధురాంతకం	240 టన్నులు.
మధుర	360 టన్నులు.
రామ్నాడ్	800 టన్నులు.
తిరుప్పూర్	790 టన్నులు.
మైసూరు	250 టన్నులు.
అలెప్పీ	1500 టన్నులు.
కుట్టంచేరి	3700 టన్నులు.
తిరుచూర్	1000 టన్నులు.
త్రివేండ్రం	1500 టన్నులు.
అవడి	300 టన్నులు.
విశాఖపట్టణం	1000 టన్నులు.
నాగపట్టణం	900 టన్నులు.
మద్రాసు హార్బర్	1000 టన్నులు.
మొత్తం	13,840 టన్నులు

షరతులు, నిబంధనలు గల టెండరు ఫారములలో టెండరులు 27-8-1955 తేదీనాటికి చేరవలెను. పెట్టుకు రు 2/-లు వంతున రొక్క రూపంలో చెల్లించి రీజనల్ డైరెక్టర్ (ఫుడ్) 41-ఫ్లైట్స్‌బోర్డ్, రాయపేట, మద్రాసు 14; లేక అసిస్టెంటు డైరెక్టర్ (ఫుడ్), సెంట్రల్ స్టోరేజ్, అల్లెప్పీ, లేక అసిస్టెంటు డైరెక్టరు (ఫుడ్) సెంట్రల్ స్టోరేజ్, మట్టంచేరి, వారల ఆఫీసుల నుండి టెండరు ఫారములను పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు, లేదా పోస్టల్ బిళ్ళలు అంగీకరించబడవు.

AC-E02 (28)

శావలెను

[illegible] శ్రేష్ఠమైన ఆరోగ్యాలెండర్ అమ్మకానికి ఏజెంట్లు కావలెను. మంచి రిమ్యూనరేషన్ తగలదు. National Calendar & Mfg. Co., Howrah.

ఉచితము

మీ అదృష్టము 1955-56.

(పోస్టుబిల్లు లుగానిడబ్బుగాని పంపవద్దు)

[illegible] పేరు తెలిసిన, లేదా పుట్టిన [illegible] లేదా ఉత్తరం వ్రాసేవారితోయే 12 నెలల తాలూకు [illegible] మీవాదల పరిష్కార [illegible] ప్రొఫెసర్ ఆనంద్, రాయల్ [illegible], దూర్నియానా (ఏ. పి. ఎమ్.) [illegible]

టెండర్ నోటీసు

[illegible] జిల్లా బద్వేలుతాలూకా [illegible]మాను సమీపాన దిగువ [illegible] లేదు నదిమీద ఒక స్పిల్ వే రెగ్యులేటరు నిర్మాణపు పనికి [illegible] ఇంజనీరు, పి. డబ్ల్యు. డి; అనంతపురం సర్కిల్, తారీఖే 7-9-55 తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకూ అనంతపురంలోని తమ ఆఫీసువద్ద సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

2. టెండరుకి రూపాయికి రు. 0-0-3 వంతున అమ్మకంపన్నుతో కలుపుకొని రు. 48-12-0లు 19-8-1955 నుండి [illegible] 8-9-1955 వరకూ ఉంటే [illegible] అన్ని రోజులలో [illegible] దరఖాస్తు చేసిన మిమ్మల, [illegible] వివరములు, ప్లానులు, [illegible]తోనే నిర్ణయింపబడు సేజర్ ఆఫ్ నూప [illegible]రు ఆఫీసు వారిచే [illegible]రములకు ఇల్లిం [illegible] ఇవ్వబడును. పై [illegible]న దరఖాస్తులు [illegible] అర్హతను కలిగి [illegible]టు డిపాజిట్టు [illegible] మొత్తము [illegible]ములు—K. 2. [illegible]హూ పేస్, [illegible]సీర్, అనంతపురం.

సంస్కృత భాష బోధన

విశ్వవిద్యాలయాలైనా గట్టి కృషిచేయాలి

మదరాసు, ఆగస్టు 16: "విశ్వవిద్యాలయాలలోనైనా సంస్కృత విద్యాబోధ నిర్బంధంగా ఉండాలి" అని భారతి మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. పతంజలిశాస్త్రి సూచన చేశారు.

స్వధర్మ స్వరాజ్యసంఘం వారు నిన్న గోఖలేహాలులో ఏర్పాటుచేసిన వేదవేదాంత విద్వత్ మహాసభలో శాస్త్రి మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్రి మాట్లాడుతూ భారతదేశంలో భావికాలంలో సంస్కృతభాష సజీవంగా ఉండాలంటే యీ మార్గాన్ని అనుసరించాలని అన్నారు. "హిందీ భాషా జ్ఞానం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకోసం అవసరమైనందున దానికి తప్పక ప్రోత్సాహం ఉండగలదు. రాష్ట్రప్రభుత్వాలు ప్రాంతీయభాషల విషయంలో జాగ్రత్త వహించగలవు. నిత్యవ్యవహారాల దృష్ట్యా సంస్కృతభాష అంతప్రయోజనకరంగా ఉండనందున ఆ భాషను సంరక్షించటానికి విశ్వవిద్యాలయాలలో సేనా దానిని నిర్బంధం చేయడికి భావ్యము" అని ఆయన అన్నారు.

సభాకార్యక్రమం కేడవిద్యాసంగంటి సోమశేఖర సోమయాజులుగారి వేద పఠనంతో ప్రారంభమైనది. శ్రీ వీరేశ్వర కృష్ణ డోంగ్రే సంస్కృతంలో స్వాగతం చెప్పారు.

సంఘ కార్యదర్శి శ్రీ బి. వి. యస్ మణి ప్రముఖుల సందేశాలను చదివారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. వి. రాజమన్నార్ సభ ప్రారంభోత్సవం జరుపుతూ మన దేశం ప్రాచీనసంస్కృతి విజ్ఞానాల ఔన్నత్యమును పునరుజ్జీవింపచేయకపోతే మనకు చేకూరిన స్వాతంత్ర్యం అర్థంలేని దవుతుందని అన్నారు. భారతీయ సంస్కృతికి హిందూమతానికి అవినాభావ సంబంధం ఉంది. మన సంస్కృతిలోను, కళలలోనూ, వాఙ్మయంలోను మత ప్రాధాన్యత ప్రస్ఫుటమై యున్నదని రాజమన్నారు గారు చెప్పారు.

శ్రీ కె. యన్. రామస్వామి శాస్త్రి ప్రసంగం తర్వాత శ్రీ పతంజలి శాస్త్రి పండితులకు బహుమతులు పంచిపెట్టారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 16: నేపాల్-చైనాలకు రాయబార సంబంధాలు పెట్టుకోవడాన్ని భారతప్రభుత్వం హర్షిస్తోందని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో తెలియచేశారు. పంచశీల ప్రాతిపదికగా ఉభయదేశాల సంబంధాలు ఉండగలవని వెలువడి ప్రకటనకూడా భారతప్రభుత్వం హర్షిస్తోందన్నారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రేణిగుంట-గూడూరు సెక్షన్-బ్రాడ్‌గేజ్‌కి మార్పు - R. C. బాక్సు కల్వర్టులకు మైనర్ బ్రిడ్జిల పునర్నిర్మాణం.

చీఫ్ ఇంజినీర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3, వారు పైన పేర్కొన్న పనికి 22-9-55 తేదీన మధ్యాహ్నం 1 గంట వరకూ సీలువేసిన టెండర్లను దాఖలు చేసికొందురు.

నిర్ణయించిన ఫారములలో టెండర్లు ఉండవలెను. సదరు ఫారములు పెట్టు ఒకటికి రు. 10/- (రూపాయలు పది మాత్రం) చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3, వారికి గానీ, లేదా దక్షిణ రైల్వే మీద యేసేషన్ మాస్టరు వారికి గాని చెల్లించి పొందిన రసీదును జాబులుచేసి, చీఫ్ ఇంజినీర్ ఆఫీసునుండి, లేక ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆఫీసు, రేణిగుంట-గూడూరు కన్వర్షన్, రేణిగుంట, నుండి 20-9-1955 తేదీన 12 గం॥ వరకు ఫారములను పొందవచ్చును. స్పేర్ షెడ్యూల్ ఒకటికి రు. 2/- చెల్లించి, లభ్యమయితే పత్రంలో పొందవచ్చును. టెండరు ఫారములు ఖరీదు వాపసు చేయబడదు. టెండరు ఫారములు మార్పు కొసకూడదు.

రు. 4,500/-ల బయానా మొత్తము చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3, వారికి 20-9-1955 తేదీన 12 గంటలలోగా చెల్లించబడవలెను. కంట్రాక్టు విలువలో నూటికి 10 వంతులు, అంగీకరించబడిన టెండరుకు సెక్యూరిటి డిపాజిట్ అయి వుండగలదు.

అనవసర ఉత్తర ప్రత్యుత్తరాలు, ఆలస్యం జరుగకుండా వుండగలందులకుగాను, డబ్బు చెల్లింపుకు సంబంధించిన వివరములు, స్పష్టంగా తెలుపవలెను.

రాబడి పన్ను చెల్లింపు సర్టిఫికెట్ (ఒరిజనల్) టెండరుకు జతపరచవలెను. ఇదివరకే పంపబడి వుండి, అమలులో వున్నట్లయితే, ఏ టెండరులో సర్టిఫికెట్ జతపరిచి పంపినది వివరంగా తెలుపవలెను. అలా కానిపక్షము, సరికొత్త అమ్మకం పన్ను చెల్లింపు సర్టిఫికెట్‌ను పంపవలెను.

టెండర్లు 28-9-1955 న ఉదయం 11 గంటలకు తెరువబడును.

తక్కువ టెండరు, లేదా ఏ ఒక టెండరునుగానీ ఆమోదించవలసిన బాధ్యతను చీఫ్ ఇంజినీర్ వహించరు.

చేనేత పారిశ్రామికుల చిక్కులు

పరిష్కరించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 17: శ్రీయుతులు ప్రగడ కోటయ్య, కాళిన బసవరాజు, డి. రమాకాంతారావు చేనేత పారిశ్రామికుల తరఫున ఈ వేళ రాజభవనంలో రాష్ట్రపతిని కలుసుకొని చేనేత పారిశ్రామికుల చిక్కులను ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించాలని వివరిస్తూ ఒక విజ్ఞప్తి సమర్పించారు.

అందులో ఇట్లా ఉన్నది: "చీరెలు, ధోవతుల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు ప్రత్యేకించటం ద్వారా ఈ పరిశ్రమ సుస్థిర పద్ధతులలో అభివృద్ధి చెందడానికి సహాయ పడవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం. చేనేత పరిశ్రమకూ, మిల్లులకూ ఒకే ధరకు నూలు సప్లయి కావడానికి వీలుగా నూలూ, వస్త్రాలూ తయారు చేసే మిల్లులమీదనూ, విద్యుచ్ఛక్తితో పని చేసే మగ్గాలమీదనూ ఎక్సయిజు పన్ను రూపేణా సుంకం విధించాలి. ఇట్లా విధిస్తే నూలు ధరల విషయంలో చేనేత పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బంది పైదొలగగలదు. చరఖా నూలుకు కొన్ని సంవత్సరాలపాటు ప్రభుత్వం ధనసహాయం చెయ్యడమవసరం. చరఖా నూలుతో తయారయ్యే వస్త్రాలన్నింటికీ చేనేత పారిశ్రామికునికి గిట్టుబాటైన ధర ఇచ్చి అఖిల భారత ఖద్దరు, కుటీరపరిశ్రమల బోర్డే కొనే యేర్పాటు చెయ్యాలి. సర్వసేవా సంఘం ఇప్పుడు వాడుకలోకి తీసుకువస్తున్న నాలుగు కదుళ్ల "అంబర్" చరఖావల్ల చేనేత పారిశ్రామికులకు కావలసిన నూలు సప్లయి కాలేదు. కనుక చేనేత పారిశ్రామికులకు ఈ చరఖానూలు తక్కువ ధరలకు సప్లయి చేయించి చిన్న చిన్న వాయిదాలలో సొమ్ము తీసుకోవాలి. వస్త్రాలకు రంగులు వేయడం మొదలైన వాటిని సంబంధించిన ఆధునిక పద్ధతులను నేర్పి, అందుకు సంబంధించిన పరిశోధనలు చేయించడానికి వీలుగా పరిశోధనా సౌకర్యాలు గల చేనేత శిక్షణా కేంద్రం ఒకటి నెలకొల్పడానికి అవసరమైన ఏర్పాట్లు చేయించాలి. ప్రభుత్వం తమకు అవసరమైన వస్త్రాలలో కనీసం నూటికి 75 వంతులైనా ఖద్దరు, చేనేత పరిశ్రమలలో క్రయం చెయ్యాలి. సెస్సు నిధినుంచి అఖిల భారత చేనేత బోర్డు ఇచ్చే డబ్బుకు రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయం చేసే సంస్థను ఏర్పాటు చేయించాలి. చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి సెస్సు నిధిని సమకూర్చారు. కనుక ఆడబ్బుతో చేనేత పారిశ్రామికుల ప్రాబిడెంటు ఫండ్, నిరుద్యోగ భీమా పథకాలను అమలు జరపవచ్చును. చేనేత కుటీర సంఘాలు గిడ్డంగులు కట్టించే నిమిత్తం కూడా ప్రభుత్వం ధన సహాయం చెయ్యాలి. వ్యాపారం మందకొడిగా వుండే రోజులలో కేంద్రప్రభుత్వం చేనేతవస్త్రాలను కొని మరుగా వ్యాపారం జరిగే రోజులలో ఆ వస్త్రాలను అమ్మే యేర్పాటు చేయించాలి. ఇట్లా చేసినందువల్లరాగల నష్టాన్ని సెస్సునిధినుంచి భరించవచ్చు. చేనేత పారిశ్రామికునికి జరుగుబాటు సులభమవడానికి వీలుగా అతడు విని యోగించే ఒక్కొక్క చిలుపనూలుకు సెస్సునిధినుంచి ఒక అణా సబ్సిడిగా ఇప్పించాలి. చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వమే నివాసగృహాలు కట్టించి ఇవ్వాలి. ఏలేటూ చేనేత పారిశ్రామికులవద్ద నాముమాత్రమైన అద్దె కొన్ని సంవత్సరాలపాటు వసూలుచేసి ఆ గడువు తరువాత చేనేత పారిశ్రామికులే ఆ ఇండ్లకు యజమానులయ్యే పద్ధతి సమలు జరపాలి. ఇట్లా చెయ్యడానికి వీలుకాకపోతే ఇండ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం సొమ్ము సెస్సునిధినుంచి గ్రాంటుగానూ, మిగతా సగం సొమ్ము వడ్డీలేని అప్పుగా ఇచ్చి 25 సంవత్సరాల వాయిదాలలో ఆ అప్పు వసూలు చేసుకోవాలి."

వెనుకబడిన జాతుల రాయబారం

కర్నూలు, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘాధ్యక్షులు శ్రీ యస్. శంకరయ్య అధ్యక్షతన వెనుకబడిన జాతుల రాయబార వర్గం యీవేళ రాజభవనంలో రాష్ట్రపతిని సందర్శించి ఒక విజ్ఞప్తి అందజేసింది.

ఈ సంఘంలో యీ క్రిందివారు ఉన్నారు: ఎం. శేషన్న, ఎస్. జి. నాగోజీరావు, పి. వెంకటరమణరావు, సి. శేషన్న, పి. ఎం. రామయ్య, సి. వి. వెంకయ్య, ఎల్, పద్మాజీరావు, హన్. గొరయ్యగౌడ, జవ్వాజి చక్రవర్తి గౌడ, పి. యల్లయ్య, జి. నాగప్పటి. శేషన్న, టి. హుసేనప్ప, వి. రామయ్య, జి. నారాయణ.

రాష్ట్రపతికి యీ క్రింది విషయాలు నివేదించారు: "రాష్ట్ర శాసనసభలో ఉద్యోగాలలో వెనుకబడిన వర్గాలవారికి తగినంత రక్షణ ఇవ్వాలి. వెనుకబడిన జాతుల సంఘ నిషేధిత వెనుకబడిన జాతుల వారందరికీ సంతృప్తికరంగా ఉండగలదని ఆశిస్తున్నాము. వెనుకబడిన జాతులవారి అభివృద్ధికి ఎలాంటి అవాంతరా లేర్పడినా అవన్నీ లక్ష్యం చేయకుండా రాష్ట్రపతి మాకు తగినంతి చేయూత ఇవ్వగలరని ఆశిస్తున్నాము. అందరికీ సమానమైన అవకాశాలు కలిపించాలనే మాట కేవలం నామమాత్రం గానే ఉంటున్నది. ఆర్థిక రాజకీయ రంగాలలో ఎవరో కొందరు భూస్వాముల చేతిలోనే చెలామణీ అవుతున్నది. మాలో దారిద్ర్యము, అజ్ఞానము తొలగిపోవాలంటే వెనుకబడిన జాతులవారికి ప్రభుత్వంలో తగినంత ప్రాతినిధ్యం లభించాలి.

"ఉన్నత విద్యాభ్యాసం లేకపోవడము, ప్రభుత్వోద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం లేకపోవడం లాంటివి కూడా వెనుకబడిన జాతులలో చేర్చడానికి తగిన అర్హతలుగా పరిగణించాలి. కేవలం 10 సంవత్సరాల కాలంలో వెనుకబడిన జాతుల వారందరికీ ప్రభుత్వోద్యోగాలలో తగినంతప్రాతినిధ్యం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో కూడా వెనుకబడిన జాతులవారికి తగినన్ని ప్రత్యేక స్థానాలేర్పాటు చెయ్యాలి. బీదవారికి ఉచిత విద్యా సౌకర్యాలేర్పాటు చెయ్యాలి. కుటీర పరిశ్రమల కార్మికులకు తగినంత ప్రోత్సాహం ఇవ్వాలి. నేరస్థ జాతుల వారిని కూడా వెనుకబడిన తరగతులలో జేర్చాలి."

వెంకటసుబ్బయ్యగారు తాము తియారుచేసిన లక్కపెట్టె రాష్ట్రపతికి బహుమతిగా ఇచ్చారు. రాష్ట్రపతి వెనుకబడిన జాతులవారి ప్రతినిధులతో కొంతసేపు చర్చ జరిపారు.

మంత్రివర్గంలో ముస్లింకుస్థానం

రాష్ట్రపతికి విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 17: శ్రీయుతులు ఎస్. ఎం. కె. బియుబాని, కె. ఎం. రహింతుల్లా, సయ్యద్ అహదుల్లా హుసేనీ, మానాఫీ, సయ్యద్ కరూలుద్దీన్ హుసేనీ, కె. మహమ్మద్ జనీమియా, హెచ్. ఎ. సుఫాన్, మిర్జా మహబూబీ: ఎ. ఎం. అబ్దుల్ గఫూర్, మిర్జా అలీబేగ్, యి వారు రాజభవనంలో రాష్ట్రపతిని కలుసుకొని, ప్రభుత్వోద్యోగాలలో, శాసనసభలలో మంత్రివర్గంలోనూ ముస్లింలకు తగినంత ప్రాతినిధ్యం యిప్పించాలనీ, మంత్రివర్గంలో ముస్లింను నియమించాలనీ, రాష్ట్ర శాసనసభ నాయకునికి సలహా యివ్వవలసిందిగా రాష్ట్రపతిని అర్థించారు.

ముస్లింలకు శాసనసభలో తగినంత ప్రాతినిధ్యం యివ్వడం సాధ్యంగాకపోతే, కేంద్రప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి ఎగువసభ యేర్పాటు చేయవచ్చునని సూచించారు.

ఆంధ్ర హైకోర్టులో, ముస్లిం అడ్వకేట్లకు సరియైన ప్రాతినిధ్యం యివ్వాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ముస్లిం విద్యార్థులకు మాతృభాషలో విద్యాబోధన సదుపాయం కల్పించాలని, విశేష స్కాలర్‌షిప్పు లిచ్చే విషయంలోనూ, వృత్తి శిక్షణ శాలలలో విద్యార్థులను చేర్చుకొనడంలోనూ, గజిటెడ్ పదవులకు అభ్యర్థులను ఎన్నుకొనడంలోనూ, ముస్లింలకు న్యాయమైన వాటా యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

సిద్ధేశ్వరం ప్రాజెక్టు

రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్పించాలని విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 17: జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పెంకెకంటి వెంకటసుబ్బయ్య, మద్దూరి సుబ్బారెడ్డి, నివర్తి వెంకట సుబ్బయ్య, కె. విజయభాస్కరరెడ్డి, పీడతల రంగారెడ్డి, కె. బి. నరసప్పగారలు, యీవారు రాజభవనంలో రాష్ట్రపతిని దర్శించి, కర్నూలు, కడప జిల్లాలకు ప్రయోజన దాయకమైన, సిద్ధేశ్వరరి ప్రాజెక్టును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్పించి, రాయలసీమ క్షామ నివారణ ప్రయత్నంగా ఆ ప్రాజెక్టునుపూర్తిచేయించాలనికోరారు.

రాయలసీమ నిరంతర క్షామస్థితిని విజ్ఞాపనలో వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, తుంగభద్ర ప్రాజెక్టు ప్రారంభించబడిందని, యీ ప్రాజెక్టు ప్రయోజనంగూడా సరిమితంగానే ఉన్నదని కర్నూలు కడప జిల్లాకు వ్యవసాయ అవసరాలకు యిదివినియోగపడదని పేర్కొన్నారు. "ఈ మధ్య మద్రాసు ప్రభుత్వం దర్యాప్తుచేసి తయారుచేసిన కృష్ణా పెన్నా ప్రాజెక్టులో సిద్ధేశ్వరం ప్రాజెక్టు ఒక భాగంగా ఉన్నది. అయితే ఆంధ్రరాష్ట్రం యేర్పడిన తర్వాత కృష్ణా పెన్నా ప్రాజెక్టు విరమింపబడింది. ఖోస్లా సంఘం పరిస్థితిసమీక్ష చేసి సిద్ధేశ్వరం ప్రాజెక్టు సిఫార్సు చేశారు. అయితే, రాష్ట్రప్రభుత్వంగాని, కేంద్రప్రభుత్వంగాని, యీ శిఫార్సును యింతవరకు శ్రద్ధగా ఆలోచించనే లేదు. దేశం ఆహారం విషయంలో యించుమించు స్వయంపోషకమైనప్పటికీ, క్షామప్రాంతములకు రక్షణ కల్పించడానికి ప్రాజెక్టుల నిర్మాణం యింకా అవసరమేనని మా అభిప్రాయం. రెండవ పంచవర్ష ప్రణాళిక సందర్భంలోగూడా, దీని విషయంలో శ్రద్ధ చూపలేదు. దేశంలో పెద్ద పెద్ద క్షామప్రాంతాలు అలాగే ఉండిపోతే దేశాభివృద్ధి సమగ్రం కాజాలదు" అని విజ్ఞాపనలో తెలియచేశారు.

రాజమండ్రి, ఆగస్టు 14: ఈనెల 21 తేదీ యీ పట్టణానికి గవర్నరు దంపతులు రానున్న సందర్భంలో, వారికి పురపాలక సంఘం సన్మాన మివ్వాలని తీర్మానించి అందుకుగాను రు 500 ఖర్చు మంజూరు చేశారు.

(స్వ. వి.)

రాష్ట్రంలో జాతీయ దినోత్సవాలు

కాకినాడ

పురమందిరంలో నగర కాంగ్రెసు యాజమాన్యాన సభ జరిగింది. బులుసు సాంబమూర్తిగారు జాతీయ పతాకను ఎగురవేశారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మొగలికంటి తిరుమలరావు, నగరకాంగ్రెసు అధ్యక్షుడు చావలి సోమయాజులు గారలు ప్రసంగించారు. నగరంలో అమలులో ఉన్న 144 వ సెక్షన్ ఉత్తరువులను అరోజుమాత్రం సడలించారు. జిల్లా కలెక్టరు మాదప్పగారు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్సులో జాతీయపతాకం ఎగురవేసి సాయుధ రిజర్వుపోలీసుదళాల అభివందనం స్వీకరించారు. అనేక భవనాల మీద జాతీయపతాకం ఎగురవేశారు. పురపాలకసంఘ కార్యాలయంవద్ద సి. వి. కె. రావుగారు జాతీయ పతాకం ఎగురవేశారు.

సూళ్ళూరుపేట

సూళ్ళూరుపేటలో ప్రభుత్వ కార్యాలయాల మీద తదితర భవనాల మీద జాతీయ పతాకల నెగురవేశారు. ఊరేగింపులు జరిగినవి. బాలబాలికలకు పంచాయతీ బోర్డువారు మిఠాయి పంచిపెట్టారు.

ఒంగోలు

ఒంగోలు గాంధీ పార్కులో డాక్టరు సి. ఎ. కె. ఆచార్యగారు జాతీయ పతాకను ఎగురవేశారు. డాక్టరు వి. మురహరి రావుగారు ప్రసంగించారు. పిల్లలకు మిఠాయి పంచిన తరువాత ఆర్. హనుమంతరావుగారి కృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది.

పురపాలక సంఘాధ్యక్షుడు టి. లక్ష్మీనరసింహస్వామిగారు సి. వి. ఆర్ ఎమ్. ఎస్. స్కూలులో జాతీయపతాకను ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎమ్. రామయ్యగారు వందనాలర్పించారు.

సి. వి. ఎస్. పుతకాలయం మీద శ్రీ డబ్ల్యు. సుబ్రహ్మణ్యం, హరిజన విద్యార్థి వసతి గృహభవనం మీద శ్రీ మతి సి. కేశవరావు, సి. ఎస్. ఆర్. శర్మ కళాశాల భవనంమీద ప్రిన్సిపాల్ శ్రీ వి. ముత్తుఅయ్యర్, పురపాలక సంఘోన్నత పాఠశాలలో శ్రీ డి. రాఘవరావు, పురపాలక సంఘకార్యాలయ భవనంమీద శ్రీ టి. ఎల్. ఎస్. స్వామిగారలు జాతీయ పతాకలను ఎగురవేశారు.

తణుకు

తణుకు తాలూకా కాంగ్రెసు కార్యాలయం, గాంధీచౌకు, పురమందిరం, తాలూకాకోర్టు, మున్సిఫ్‌కోర్టు, మహిళా సమాజం, హైస్కూలు మొదలైన వాటిని జాతీయ పతాకలతో అలంకరించారు. జాతీయ నాయకుల ఫోటోలను 140 ఎడ్ల జతలమీద ఊరేగించారు. గాంధీచౌకు వద్ద సాయంత్రం సభ్యుడు హరిశ్చంద్ర ప్రసాద్‌గారు జాతీయపతాకను ఎగురవేశారు. నల్లజర్ల నారాయణరావుగారు అమరజీవి పొట్టి శ్రీరాములుగారి శిలా విగ్రహానికి నూలి వెంకటరత్నంగారు గాంధీజీ విగ్రహానికి పూలదండలు వేశారు. చిట్టూరు ఇంద్రయ్యగారు సంతబజారువద్దనూ, దేవులపల్లి సత్యవతమ్మగారు పెట్పూరు రోడ్డువద్దనూ, శ్రీమతి ఇరగవరపు లక్ష్మీకాంతమ్మగారు బాలసరస్వతీ మహిళా సమాజాలలోనూ, కర్రి పుల్లయ్య నాయుడుగారు హైస్కూలులోనూ, హరిశ్చంద్రప్రసాద్ గారు పురమందిరంలోనూ, కొవ్వలి గోపాలరావుగారు ట్యుటోరియల్ స్కూలువద్దనూ జాతీయపతాకాలు ఎగురవేశారు. హరిజన నాయకులు హరిజన వాడలలో జాతీయపతాకాలను ఆవిష్కరించారు. ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ గారి అధ్యక్షతన గాంధీచౌకులో జరిగిన సభలో శ్రీయుతులు మంతిరావు సత్యనారాయణ, కల్లిండి సత్యనారాయణ రాజు, దివిలి సత్యంగారలు ప్రసంగించారు.

ట్యుటోరియల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సభకు కొవ్వలి గోపాలరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు తెన్నేటి కోదండరామయ్య, పోతాప్రగడ శ్రీరామారావు, కోడూరి రామారాయశర్మ, నాదెళ్ల కృష్ణమూర్తి, మలపాక రామమూర్తి, కోట్రాలపల్లి సుబ్బారావు, జి. మీరయ్యగారలు గోవా పోరాటాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. బాలబాలికలకూ, పౌరులకూ వెంకటేశ్వర హాలు యజమానులు సెహ్రూ రప్పాయాత్ర సినిమా ఉచితంగా చూపించారు.

శ్రీకాకుళం

శ్రీకాకుళం పురపాలక సంఘోన్నత పాఠశాల మైదానంలో రిజర్వు పోలీసుల అభివందనాన్ని జిల్లా కలెక్టరు శ్రీ పి. సి. జేమ్సు అందుకొన్నారు. జాతీయ పతాకను ఎగురవేశారు. సెంట్రల్ బ్యాంకు, సబ్‌కోర్టు, పోలీసుస్టేషను, గవర్నమెంట్ ఆర్ట్సుకాలేజి భవనాల మీద జాతీయపతాకలను ఎగురవేశారు.

కాళహస్తి

డిప్యూటీ తహసిల్దారు ఆఫీసులో ఎస్. సుదర్శనరావుగారు జాతీయపతాకను ఎగురవేశారు. బోర్డు ఉన్నతపాఠశాలలో ఎ. పి. సి. కేడెట్ కోర్ దళాల విన్యాసాభివందనం జరిగింది. ఎం. ఎస్ రావుగారు వందనంస్వీకరించారు. అతిథి నాథ అటల హోటలు జరిగినవి. గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. గత మహాశివరాత్రి ఉత్సవాలలో ప్రశంసనీయమైన సేవచేసిన విద్యార్థులకు చిత్తూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు యోగ్యతాపత్రాలు బహూకరించారు. బోర్డు మిడిల్ స్కూలులో శ్రీ జి. పద్మనాభనంబియార్ జాతీయపతాకను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయ భవనంలోకూడా జాతీయ పతాకావిష్కరణోత్సవం జరిగింది.

ఆంధ్ర ప్రణాళికా ప్రదర్శనం

రాష్ట్రపతి సందర్శనం

కర్నూలు, ఆగస్టు 17: రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ ఈవేళ ఉదయం, శ్రీమతి రాజబంశీదేవి, ఆంధ్ర గవర్నరు శ్రీ సి. యమ్. త్రివేదీ, ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగార్లతో కలిసి ప్రభుత్వ కార్యాలయం పార్టీ శ్రీరాములు భవనంలో ఏర్పాటు చేసిన ప్రణాళికల ప్రదర్శనం సందర్శించారు. ప్రణాళికలశాఖ, 16 వేల గ్రామాలకు, తాలూకాలకు, జిల్లాలకు ఏర్పాటు చేసిన ప్రణాళికలన్నీ వేర్వేరుగా చక్కగా ప్రదర్శించారు.

రాష్ట్రపతి ప్రదర్శన స్థలానికి రాగానే మంత్రి శ్రీ కళా వెంకటరావు వారికి స్వాగత మిచ్చారు.

రాష్ట్రపతి రూ 122 కోట్లతో నిర్మించే నాగార్జున సాగర ప్రధకం, వంశధారా ప్రణాళిక శ్రద్ధగా పరిశీలించారు. ఒక గ్రామ ప్రణాళిక కూడా తిలకించారు. అక్కడి అధికారులు రాష్ట్రపతికి గ్రామప్రణాళిక తియారు చేసిన విధానం వివరించారు.

కళా వెంకటరావుగారు ద్వితీయ పంచవర్షప్రణాళికలో ప్రతి గ్రామానికీ అధమం ఒక్క సౌకర్యమైనా కలిగించాలని ప్రయత్నిస్తున్నామనిఅన్నారు. కళా వెంకటరావుగారు ఒక చక్కటి ద్వితీయ పంచవర్షప్రణాళిక పంపుటాన్ని నిన్న రాష్ట్రపతికి బహూకరించారు.

పోలీసుల సైనిక వందనం స్వీకరించిన తరవాత రాష్ట్రపతి తిరిగి రాజభవనానికి వెళ్లిపోయారు.

నవుడూరు దొమ్మీకేసు

ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

నరసాపురం, ఆగస్టు 16: భీమవరం తాలూకా నవుడూరు గ్రామంలో 28-7-54 తేదీన జరిగిన దొమ్మీసందర్భంలో యాళ్లిబండి పోలిశెట్టి, కటలి గంగిశెట్టి మొదలగు 16 మందిపై అభియోగాన్ని సాక్ష్యం ఋజువు కానందున స్థానిక అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ వై. సత్యనారాయణ కొట్టివేశారు. ఈ సందర్భంలోనే కరింశెట్టి నరసింహమూర్తి, నారాయణు మరి 4 గురిపై కడలి గంగిశెట్టి పెట్టిన ఎదురు అభియోగాన్నికూడా సాక్ష్యం ఋజువు కానందున అసెషర్ల అభిప్రాయముతో ఏకీభవిస్తూ ముద్దాయిలు నిర్దోషులని అసిస్టెంటు సెషన్సుజడ్జి తీర్పు చెప్పారు. (స్వ. వి.)

గుంటూరు జిల్లా వాల్మీకమహాసభ

నిడుబ్రోలు, ఆగస్టు 16: గుంటూరు జిల్లా వాల్మీకసంఘ కార్యకర్తలూ, కార్యవర్గ సభ్యులూ నిన్న సాయంత్రం మాచవరంలో సమావేశమై జిల్లా వాల్మీకుల తృతీయవార్షిక మహాస

శ్రీ గోమఠం శ్రీనివాసాచార్యులు వ్రాసిన ఒక అసంపూర్ణ నాటకం

తృతీయాంకము

తృతీయ స్థలము

భూప రామారావి • టి చావిడి. సాయంకాలము దీపములు వెలుగు వేళ. దీపములు ఊరుపత్తులు వలిగించి యుండును. చలువరాతి రత్నపుచ్చెల్లి ప్రక్క నుండు సోఫామీద భూపరామారావు మరియొక ప్రక్క నుండు సోఫా మీద పైఠిలిన్ని, కుర్చీమీద శ్రీపతిరావు వున్న కూర్చున్నవారై, లక్ష్మమ్మ లీలవతి గోడకు జేరబడి నిలుచున్నవారై ప్రవేశించుచున్నారు.

భూప: పైఠిలి, యిక్కడరా, నా పక్కన కూచో. (పైఠిలివచ్చి కూర్చుండ, దాని ముద్దులాడుచు) ఆడపిల్లగా బుట్టినావు! నీ బుద్ధికాకిల్యమునకు మొగపిల్లజీ యుంటకని, నీకు మాకు గొప్ప నిధిగాయుండువు. (నిట్టూర్పుతో) యెంతకో ప్రేమతోను, మద్దు ముచ్చటలతోను పెంచితిమి. ముఖ్యంగా పెంచినబాధను నేను. ఇంక కొన్నాళ్లికను నిన్ను పైవారికివరికో నప్పగించి, నీ పూర్వపు ముచ్చటల దలచుకొని చింతించుచు నుండవలసినదే గతి.

పైఠిలి: (కొంత చింతతో) తాతయ్యా! ఆడపిల్లకు పెండ్లియనగా నేమి? పుట్టిన, పెరిగి, అన్ని మద్దుముచ్చటలు, బంధువులు, బనపు యభేద్యముగ నమరుచిన స్థలమును, అతి ప్రేమతోను, కనికరముతోను, ఆదరణతోను, దయతోను పెంచిన వారలను, మిక్కిలి స్నేహముతో కలిసి మెలసి, ఆడుచు, పాడుచు, తిరుగుచు, గెంతుచు వుండిన యిరుగు పొరుగు వాండ్లను వదిలిపెట్టి, కొత్తవారివంట వెళ్ళిపోయి వారి కృపాకటాక్షములకు గనిపెట్టుకొని యుండుటను ఇదియే గదా పెండ్లి.

భూప: అవునమ్మ అవును. శిష్టాచారము గానూ, లోకాచారము గానూ నున్నది. తాపట్టిన ప్రకారము లోకములోనివారు చేయుకూలోరే ప్రపంచమంతియు తిలకించి పోవుచునదా.

పైఠిలి: అవును నిజమే.

భూప: బాబు శ్రీపతి, తరుని నిశ్చయించియున్నావన్నావే.

శ్రీపతి: అతడిప్పుడే యిక్కడికి వస్తాడు.

భూప: అమ్మ లీలావతి, మీరందరికిక్కడ సేయుండండి. అల్లుణ్ణి యందు [illegible] చూచుటకాను. ముఖ్యంగా యీ [illegible] బాగు చూడవలె.

(గుమాస్తా: ఈ పెంకిపిల్ల యిదివరకు [illegible] మాటియున్నది.

పైఠిలి: (ఆత్మగతము) నేటి యుదయం [illegible] చూచి, మాట్లాడడమును సేసెది.

భూప: ఆలాగా. అమ్మపెమ్మా, పైఠిలి అమ్మ, నిజమేనా?

పైఠిలి: మాటవరసకంటా ను. తాతయ్య. వారుపట్నమున నున్న వారు గనుక, నేను పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు, వారు నన్ను పలుమారు చూచియుండవచ్చును.

భూప: నీవున్ను అట్టి సమయముల లోనే వారిని పలుమారు చూచియుండ వచ్చునుకదా? యీరీతిని మాకెవరికి దెలియక నే మీలో మీరే సరుదుకొన్నారు గాబోలు. ఎంత పెంకితనం, ఏమిగడుసు తనం, అంత దొరలవ్యవహారంమైన స్త్రీగానున్నదీ అంతేనా, పలుకవేమి.

శ్రీపతి: (నవ్వుచు) అంతే. (అని పైఠిలిని తదితరవారలను జూచుచున్నారు. వారును నవ్వుచున్నారు).

భూప: బాగానే యున్నది: మన పూర్వీ చాల తగ్గిపోయింది.

పైఠిలి: (తలవంచుకొని, చిరునవ్వుతో మెల్లగా) తాతయ్య! ముందంతా స్వయంవర మేగదా అలవాటు.

భూప: అవును తల్లి. ఇదంత మంచి దేగాని బాబు, అతడెవడో, అతని పుట్టు పూర్వోత్తరమే మైన కనుక్కొన్నావా?

శ్రీపతి: అన్నీ వాకు ముందే తెలుసున్నవి. మూడు సంవత్సరాలుగా అతనికి నాకు స్నేహము కలిసియున్నది. అతడు మనవాడే.

భూప: మనవాడంటే వాకు బోధపడలేదు.

శ్రీపతి: అతడు నియోగివాడే, గుండాలవారి వంశపువాడు.

భూప: (సంతోషముతో) గుండాలవాడా! చాల సంతోషం. మన పూర్వులకును వాని పూర్వులకును చుట్టరికముండెను.

శ్రీపతి: ఈడు పాతికేండ్లకు లోపలనే, మంచి శౌచముగలవాడు. మంచి సాగసరి. పైఠిలిరంగు అతనిరంగు బాగుగలుగును. కనరత్తు చక్కగజేసి సేవమును అతిజాగ్రతో నా పాడు వాడు అవయవముల బొందిక కడురమ్యముగ నున్నది.

భూప: మనిషి నిగురించి తెలియకలసినదంత బాగతెలిసింది. పైవిషయములో?

శ్రీపతి: అతని తాతగారు పాలకొండ మూడుగోలు, మరికొన్ని సంస్థానములలో దివాన్గిరి చేసి, లక్షలేనీవయాస్తి సంపాదించినారు. అతని తండ్రిగారు, ఆయనస్తినిబాగ పెంచియున్నారు. ఇంటిలో గూర్చుండి పాలుకట్టుకూడు వందల గరిశెల ధాన్యము దెచ్చి పోయిందిగిన భూములున్నవి. రెండు లక్షలకు గవర్నమెంటు పత్రాలున్నవి. రవారవి ముప్పైవేల కిమత్తుగల బంగారం నుండి యింటిలోబడియున్నవి. ఇవియన్ని యటుండనిండు. ఈ కోనాడ దగ్గిర సముద్రగట్టులో పది సంవత్సరాలకుముందు మూడు లక్షల సంగీలముక్కలు పోరాట యితిని తాత. అవి ఇప్పుడు శాఖోపశాఖలై పెరిగియున్నవి. వాని కొట్టించి పైకి తీసుకొనిపోయ్యకరుచులన్నియు తామే పిట్టుకొని, మూడు లక్షరూపాయలు తెచ్చి యింట్లో పోయడానికి కొందరు పర్తకులు కని పెట్టుకొని యున్నారు. ఇది యొకటయే గొప్ప ఆస్తి. ఇంక యేమి కొదవలే. ఇవిగాక అతిశయ ప్రతిమాసము రెండువేల రూపాయలు కర్చుపెట్టుతాడు. ఇంతి పెద్ద కరుచుపోగా, యీ నాలుగు సంవత్సరములలో లక్ష పదివేల రూపాయిలు బ్యాంకులో కట్టియున్నాడు. ఇంత ఆస్తిగలవాడు నాకీ నాలుగు జిల్లాలలో నెక్కడను గనబడలేదు.

అందరు:-(సంతోషముతో) నిజమే, గొప్ప ఆస్తి.

శ్రీపతి:-అతనియందు కులము, రూపము, గుణము, ద్రవ్యము, అన్ని యు బద్ధుతముగ నమరియున్నవి.

భూప:-ఈ పట్టణములో మూడు సంవత్సరములుగా నున్నారని పైఠిలి యన్నది, నీవున్ను అన్నావుగాని నే నెపుడును జూచినట్టులేదే.

శ్రీపతి: మీరు పలుమారు జూచియుండవచ్చును, మా చియున్నారు కూడ.

పైఠిలి: (మెల్లగా, చక్కగా వినకుండునటుల) రోజు గుర్రమెక్కి తిరిగే వారు.

భూప: ఎవరు?

పైఠిలి: రోజు తెల్లవారి సాయంత్రం గుర్రమెక్కి తిరిగే వారు, తాతయ్య.

భూప: ఓహో, అతడా. వాకిపుడా నింగి. అవును, మంచి సొగసరి. మంచివాడే. పలుమారు జూచియున్నాను. గుర్రమతి వేగముగ పరుగెత్తునపుడు గూడ వన్ను జూచితే చేతులు జోడించి దండం బెట్టువాడు. బాబు అతడెక్కడేమి జేయుచున్నాడు?

శ్రీపతి: ప్లీడరు.

భూప: అలాగా, హైకోర్టు వకీలా?

శ్రీపతి: బారిస్టరు.

లక్ష్మి: బాలేష్టరైతే శీమకు వెళ్లి వచ్చిన వాడేకదా.

శ్రీపతి: అవును. అయితే నేమి.

లక్ష్మి: మనవాళ్లాక్షేపింతురేమో.

శ్రీపతి: ఆకాలం పోయిందమ్మ.

(లభించిన ప్రతిలో ఇంతివరకే గలదు)

సర్పావరంలో 50 వేల బియ్యంబస్తాల నిల్వ

రైలు రవాణా వసతుల లోపం

సర్పావరం, ఆగస్టు 18: సామాన్య రవాణా రైలు పెట్టెలులేక, యిక్కడ 50 వేల బియ్యం బస్తాల నిల్వపడి ఉన్నది. మిల్లుల యజమానులు చాలా అందోళన పడుతున్నారు.

ప్రస్తుతం యిక్కడి ధాన్యధర లీలా ఉన్నవి అక్కుళ్లుబస్తా 18-8-0 గరికలు 17-4-0 బియ్యం అక్కుళ్లు 26-4-0, బస్తాతో సహా 26-4-0.

మొత్తం బియ్యి రైలు పెట్టెలు కావాలి. కాని అవి ఇంకా రాలేదు.

గవర్నరు కార్యక్రమం

కర్నూలు, ఆగస్టు 18: ఆంధ్ర గవర్నరు శ్రీ చందులాల్ మాధవలాల్ త్రివేదీ ఈనెల 24 వ ఇక్కడికి తిరిగి వచ్చి రాజభవన్‌లో అనాటి ఉదయం జరిగే ఒక సభకు అధ్యక్షతవహిస్తారు. 26 వ తేదీ సాయంకాలం ఆంధ్ర పెన్షనర్స్ ఎసోసియేట్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు "సేవా వారోత్సవాలకు" ప్రారంభోత్సవం చేస్తారు. 28 వ తేదీన ఢిల్లీ వెళ్లి సెప్టెంబరు 8 వ తేదీ ఇక్కడికి తిరిగివస్తారు.

నదీలోయ ప్రాజెక్టులు

7 వ కాలం తరువాయి

దేశాన్నంతా ఒకేభూమిగా గ్రహించి ఈ భూమిఅంతటా ఈ లాభాలను సమంగా విభాగించడం లక్ష్యంగా పెట్టుకొని, అందుకు గాను పనిచేస్తే, మనం నిజంగా మహా ఘనకార్యాన్ని సాధించినవాళ్లమే కాగల్గుతాం.

నదీలోయ ప్రాజెక్టులను గురించిన కొన్ని ముఖ్యవిషయాలను గూర్చి పైన చర్చించాను. నిజం చెప్పాలంటే అంది సమగ్రమైన విమర్శనకాదు. కొన్ని పుస్తకాలు వ్రాసినా తీరని విషయమిది. అయితే నేను పైన పేర్కొన్న అంశాలుమాత్రం తక్షణ పరీక్షకు నీయాలి. ఒకపక్షం ప్రకారం దేశం అభివృద్ధి కొంతలంతే ఈ సూత్రాలను బాగ్రత్తగా పరీక్షించి తీరాలి. భారత ప్రభుత్వంవారు ఏకాభిముఖంగానే ఆలోచనలు చేస్తూవుండటం నంతో మించదగిన విషయం.

నదీలోయ ప్రాజెక్టులు

--- కొన్ని ధర్మసూత్రాలు

ఎం. సి. సంపత్ అయ్యంగార్

స్వాతంత్రం రాకమునుం, వచ్చిన అనంతరం ప్లానింగును గురించిన ఆలోచనలకు చాలా తేడా వుంది. స్వతంత్రం రాకపూర్వం దేశం స్వదేశ సంస్థానాలని, బ్రిటిష్ ఇండియా అని కృతకంగా ద్వధా విభక్తం అయి వుండేది. అదీకాక ప్లానింగు చెయ్యవలసి వచ్చినప్పటికి ఏ రాష్ట్రం ఆ రాష్ట్రం హద్దులోపలే ఆలోచించేదికాని, అంతికుమించిన ఆలోచన వుండేదికాదు. దేశం మొత్తాన్ని గూర్చి ఆలోచించడం అసలే లేదు. దేశం విదేశీయుల ఆధీనంలో వున్నందువల్ల గూడా ఈ పని జరిగేదికాదు. ఇప్పటికి దృష్టిగాని, జాత్యైక దృష్టిగాని అప్పుడు పూర్తిగా లుప్తమై వుండేవి. ఈ విదేశీ అధికారులు ఏదో ఒక కొరకొన్ని మాపి అభివృద్ధి పనులకు ఎగనామం పెడుతూ వుండేవాళ్లు. ఈ అన్నింటవల్ల దేశంలో ఒకప్రాంతం అభివృద్ధిచెందడం, ఒకప్రాంతం వెనకబడి వుండటం సంభవించింది. ఒక రాష్ట్రం ఇంకోరాష్ట్రం నష్టం చెందగా అభివృద్ధి చెందిన ఉదాహరణలుగూడా కన్పిస్తాయి. ఇట్లా అప్పుడు అభివృద్ధి అంతా అసమంగానూ, అస్తవ్యస్తంగాను వుండేది. అప్పుడు జరిగిన పనులనుగూర్చి ఇప్పుడు ఆలోచిస్తే అసలు వాటిని అట్లా జరిపించేవారా అని గూడా అనిపిస్తుంది. అప్పటికి ఇప్పటికి ప్లానింగులోను, దాన్ని గురించిన ఆలోచనలలోను అంత తేడా వుంది.

ఇప్పుడు భారతప్రభుత్వం ప్లానింగు వ్యవహారాన్ని దేశైక దృష్టితోను, జాత్యైక దృష్టితోను ఆలోచిస్తున్నది. ప్రాంతైకదృష్టికి ఇక్కడి అంతిగా స్థానం లేదు. ఇట్లా చేయడంవల్ల లాభం అన్నది దేశం అంతటికీ కల్గుతుంది. ఇది ఋజువైనమార్గం. కేంద్రమూ, రాష్ట్రాలుగూడా ఈ మార్గాన్ని దిక్తితతో అనుసరిస్తున్నాయి. ఉదాహరణకు పరిశ్రమలను స్థాపిస్తున్నారంటే ముడిపదార్థం, ఇంధనద్రవ్యం పుష్కలంగా లభించేచోట్లనే స్థాపిస్తున్నారు. అట్లా చేస్తేవస్తువు చవగ్గా దొరుకుతుంది. పని చవకగాజరుగుతుంది. పోటీకి నిలబడటం అందువల్ల తేలికఅవుతుంది. నదీలోయ ప్రాజెక్టుల విషయంలో గూడా ప్రభుత్వ విధానం అచ్చు యింతే.

పాటించే సూత్రాలు

ఈ వ్యాసంలో నేను నదీలోయ ప్రాజెక్టుల ప్లానింగుకు అయిన కొన్ని ప్రధాన సూత్రాలనుగూర్చి మీమాంస చేయదలచుకున్నాను. ఈ సూత్రాల కంటే ముందు ఇంజనీర్లు చూచుకోవలసిన సంగతి సందర్భాలు కొన్నివుంటాయి. నదులు, నదుల్లో నీరు, ప్రాజెక్టు కట్టేందుకు అనుకూలమైన స్థలం మొదలయిన వివరాలను వాళ్ళు చూచుకోవలసి ఉంటుంది. ఇందులో ఇంజనీర్లలో విరోధం ఏమీలేదు. ఇక నేను ఇప్పుడు మీమాంస చేయదలచుకున్న సూత్రాల విషయంలో అందరిభావం ఒక్కటిగా ఉండకపోవచ్చు. చర్చలవల్ల, సమాలోచనవల్ల యీ సూత్రాల విషయమై ఏకీభావం కుదుర్చుకోగల్గడం పొసగితే, నాకు అంతిసంతోషంలేదు. ఇంతకూ నేను ఆలోచించిన సూత్రాలు యివి: (1) మనదేశంలో ఒకొక్క నది అనేక రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది. ఒక్కొక్క సందర్భంలో నాల్గురాష్ట్రాల గుండా ప్రవహించి అది సముద్రంలో పడుతున్న ఉదాహరణలు గూడా ఉన్నాయి. అంటే ఆ నదీజలాలగురించి నాలుగురాష్ట్రాలవారికి ఆస్థవుంటుంది. అట వంటిసందర్భాలలో ఏమి జరుగుతుందంటే ఏరాష్ట్రానికిఆరాష్ట్రంతానే ఎక్కువ నీటిని వినియోగించుకోవాలని చూస్తూవుంటుంది. అందుకు అనుకూలంగా ప్రాజెక్టులను సూచిస్తుంది. దిగువనవున్న రాష్ట్రాలు ఏమైపోతాయన్న ఆలోచన వుండదు. ఈ విధంగా ప్రాజెక్టులను నిర్మించడం అయోగ్యం కాకతప్పదు. ఇందువల్ల జాతియొక్క యోగక్షేమాలుగూడా దెబ్బతింటాయి. ఇటువంటి నదులు వున్నాయంటే, వాటిలోని నీళ్లను దేశం అంతటి క్షేమాన్ని దృష్టిలో వుంచుకొని, వినియోగంలోకి తీసుకురావాలిగాని, ఇతరంగా వినియోగించడం తగవుకాదు.

అందువల్ల పానింగు భూమి అన్నది ఆ రాష్ట్రమూ, ఈ రాష్ట్రమూకాక, ఆ నది పారినంత మేరనవున్న లోయ అయివుండటం తగవు. అప్పుడే ఆ నది యొక్క జలాన్ని సద్వినియోగం చెయ్యడం పడుతుంది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రాన్ని నీ పని నీవు చూచుకోమంటే ఇది జరగదు. కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి అట్టిలోయ అంతకు మేలుకలిగే విధంగా సమగ్రమైన పథకాన్ని గూర్చి ఆలోచించాలి. ఆఅన్నిరాష్ట్రాల అవసరాలను దృష్టిలో వుంచుకొని ఈ ఆలోచనలను సాగించాలి.

భారత ప్రభుత్వవైఖరి

భారత ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఈ సూత్రాన్ని గమనించే ప్లానుచేస్తున్నది. ఆ ఈ రాష్ట్రాల అవసరాలను వారు విస్మరించడంలేదు. నిర్మమకారంగా ఆలోచిస్తూ, ప్రతి ఒక్క రాష్ట్రంయొక్క యోగాన్ని ఆమోదించి, కృషిలోయ వారాగార్లన పాగరంలో పనిని ప్రారంభించాలని సిఫార్సుచేశారు.

అంతేకాక కేంద్ర జలవిద్యుత్ సంఘంవారు తాము ప్రకటించిన "జల విద్యుత్ పరిశీలనం, రెండో భాగం, దక్షిణ దేశంలో తూర్పుగా ప్రవహిస్తున్న నదులు" అన్న గ్రంథంలో హుచ్‌కండ్ ప్రాజెక్టు దిగువన మిగిలే నీటిలో ఎగువ పైలేరు, దిగువ పైలేరు జల విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించడం తగదని పేర్కొన్నారు.

ఇంత చెప్పినా బరిస్సా ప్రభుత్వం ఆ నీటిని తాను అనుకుంటున్న విధంగా లోయ అవతలి భాగాలకే తరలిస్తే ఇక అప్పుడు యిట్టి విషయాలలో తిరిగిచోధనం లేకపోవడంవల్ల నేనని అనవలసివుంటుంది. ఆకారణంచేత కేంద్రం వారు ఈవిషయంలో ఒక్క ఆదేశాన్ని అన్ని రాష్ట్రాలకు అందజేయడం మంచిది. ఏ నదినీటినిగాని, ఆనదీలోయ అవసరాలు తీరకుండా అవతలకు మళ్లించడం తగదని సూత్రీకరించాలి.

అభివృద్ధి దశలు

ఇట్లా ఒక రాష్ట్రం ఇంకో రాష్ట్రం గుండా ప్రవహిస్తున్న నదులను గురించి ప్రాజెక్టులను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తయారుచేసి స్వతంత్రంగా ప్లానింగు కమిషనుపరిశీలనకు పంపిస్తున్నది. ఇట్లా పంపించడంలో కొన్నికొన్ని ముఖ్య విషయాలు ఆయా రాష్ట్రాల దృష్టి పథానపడటమే లేదు. వరదలు, వాటిని అరికట్టడానికి జరిగిన ప్రయత్నాలు, విద్యుత్ ఉత్పత్తి కార్యగారాలు, అవినిత్యమూ నదిలోకి వదిలే నీళ్లు, నది ఎగువ భాగంలో సమకూర్చబడిన, బహుళమైన నీటివనరులు, ఇట్టివి చూడకుండానే ఈ పథకాలు చేయడం జరుగుతున్నది. అందువల్ల ఆ పథకాలు సరసంగా వుండకపోవడం, అంచనాలు తప్పిపోవడం జరుగుతోంది. 1942లో మద్రాసు రాష్ట్రం వారు మాచ్‌ఖండ్ నదీలోయ విద్యుదుత్పత్తికని మూడు పథకాలను తయారు చేశారు. అవి (1) దుడుమా జలపాతం (2) ఎగువ పైలేరు, (3) దిగువ పైలేరు ప్రాజెక్టులు. ఈ పనులు చేయడంలో ఎగువ జరిగే పనులను గ్రహించక పోవడంవల్ల, లేక వాటిని దృష్టిలో పెట్టుకోక పోవడంవల్ల, అవి ఎందుకూ కొరగానివిగాను, అర్థరహితంగా తేలి బరువు వ్యవహారాలుగాను తేలాయి. ఇప్పుడో, మాచ్‌ఖండ్ జల విద్యుత్ ప్రాజెక్టు అంటూ కట్టడంవల్ల ఎగువ పైలేరు విద్యుత్ కర్మాగారానికి నీటికి లోపం అంటూ తేరికయింది. ఈ ఎగువ పైలేరు ప్రాజెక్టు పూర్తిఅయితే దిగువ పైలేరు ప్రాజెక్టుకు కావలసినంత నీరు దొరుకుతుంది.

దిగువ, ఎగువరాష్ట్రాలు

పైన వివరించిన దాన్నిబట్టి ఒక నదీలోయలో ప్రాజెక్టు పనులకు పూనుకుంటున్నప్పుడు ఎగువ నుంచి దిగువకు పూనుకోవాలి అని తేలుతోంది. అంతేకాక అందుకు వ్యతిరేకంగా ఆలోచించడం తగదనికూడా తేలుతోంది. కాంయీ నదులు బహురాష్ట్రాలల్లోంచి ప్రవహిస్తున్నవనడంచేత, యే రాష్ట్రానికి ఆ రాష్ట్రం త్వరగా పైకి వచ్చేద్దామని ఆలోచిస్తూ ఉండడంచేతి, దిగువరాష్ట్రాలు యెగువరాష్ట్రాలలో పనులు పూర్తి అయ్యేదాకా ఆగడమంటే కష్టం అయిపోతుంది. అట్టి సందర్భాలలో అట్టి నదికి సంబంధించిన లోయను యేకభూమిగా గ్రహించి, ఆ యా రాష్ట్రాలలో జరగవలసి ఉన్న అన్ని పనులను తేల్చి, ఆ ప్రకారం పని జరిపించడం యోగ్యమైన పద్ధతిగా కన్పిస్తున్నది. ఇట్లా ఆలోచించిచూస్తే, యీ విషయంలో ఆంధ్రప్రభుత్వం సరియైన పద్ధతిలో నడుస్తున్నదని వ్యక్తం అవుతుంది. మాచ్‌ఖండ్ ప్రాజెక్టే ఇందుకు ఉదాహరణం. దాన్ని పూర్తిచేసుకుని పైలేరు ప్రాజెక్టులను యెత్తుకోవడమే సరియైన ఆలోచన.

ఉమ్మడి నిర్వాణాలు

స్వతంత్రం రాకపూర్వం ఏరాష్ట్రానికి ఆ రాష్ట్రమే తనవాడ్డులో ప్రాజెక్టులను నిర్మించుకోవాలని, ఆ బాధ్యత సంతా అవే వహించాలని ఉండేది. రెండురాష్ట్రాలుకలిసికట్టేప్రాజెక్టులవిషయంలోగూడాఇంతే. హోస్పేట దగ్గర తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి మద్రాసు హైదరాబాదులు ఇట్లాగే దిగాయి. ఎవరివంతు డానువారు స్వతంత్రంగా కట్టుకున్నారు. అప్పుడు దేశంలో సర్వత్రా ఇట్లాగే జరిగేది.

స్వాతంత్ర్యం అనంతరం ఈ నిర్మాణం పద్ధతిలో చాలా మార్పులు వచ్చాయి. దేశంలో అన్ని సందర్భాల్లోనూ ఒకే పద్ధతిని అనుసరించాలని ఇప్పుడు లేదు. ఇప్పుడు కొన్నిరాష్ట్రాలు కొన్ని పనులను తామే పూర్వంలాగా చేసుకోవడమూ వుంది; కొన్నిచోట్ల కేంద్రమేవచ్చి ఒక పనికి పూనుకొని తానె నిర్వహించడమూ వుంది. బరిస్సాలో హీరాకుడ్ ప్రాజెక్టు నిర్మాణం ఈ రెండో పద్ధతికి చెందింది. కొన్ని రాష్ట్రాలు కలిసి సమష్టిగా కట్టుకోవలసి వున్నప్పుడు బోర్డులను నియమించడం, కాలువలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇందులో ప్రతి ఒక్క పద్ధతికి దానికి వుండవలసిన లాభాలు వున్నాయి, నష్టాలూ వున్నాయి. అయితే ఇక్కడి అది చర్చనీయాంశం కాగు. అయినా ఇతరదేశాల అనుభవం అయిన విషయాలలో ఎట్లా వున్నదో తెలుసుకొని, మనం వ్యవహారం చేసుకోవచ్చు.

ఈ వ్యవస్థానాన్ని గూర్చిన సమస్యకు, అంగుళ కౌవలసివున్న అంగ, అర్థబలాలకు దగ్గర సంబంధంవుంది. ప్రస్తుతం మనదేశంలో విద్యుగుత్పత్తికి బ్రహ్మాండమైన అవకాశాలు వున్న రాష్ట్రాలు కొన్ని వున్నాయి. కాని అక్కడ అర్థస్థోమత్తుగాని, సాంకేతిక ప్రావీణ్యంగాని ఆశగానే తోంది. ఢిల్లీలో వెలకొల్పబడిన కేంద్ర వ్యవస్థవారు ఇటి విషయాలలో రాష్ట్రాలకు అయినంతవట్టి సహాయం చేస్తున్నారు. అయితే ఇక్కడిగూడా పని ఒక్క రకంగా జరగడంలేదు. ఉదాహరణకు అస్సాం రాష్ట్రాన్ని తీసుకుంటే, ఆ రాష్ట్రం ఇంజనీర్ల కోసం పూర్తిగా కేంద్రం మీదనే ఆధారపడుతున్నది. ప్లానింగు కుడిజైనింగుకుగూడా కేంద్రంనుంచి మనుష్యులను పిలిపించుకోవలసి వస్తున్నది. కొన్నిరాష్ట్రాలువున్నాయంటే, వాటికి సలహాలుతప్ప మరేమీ అక్కర లేదు. మరికొన్ని రాష్ట్రాలకు ఆ సలహాలు గూడా అవసరం. ఇట్లా చూస్తే దేశంలోవున్న సాంకేతికజనాన్ని సమీకరించి, వివిధరాష్ట్రాల అవసరాలప్రకారమూ వ్యవహారాన్ని నడిపించవలసిన అవసరం కనిపిస్తోంది.

లాభాలపంపిణీ

నదీలోయ ప్రాజెక్టులవల్ల కల్గే లాభాలు అపరిమితమైనవి. అవి పంటలకు నీటిని సమకూరుస్తాయి. పరిశ్రమలకు విద్యుత్తు ఇస్తాయి. పడవలు నడిచేందుకు దారులు చేస్తాయి. ఇవికాక ఇంకా లాభాలుగూడా వీటివల్ల కల్గుతాయి. ఇట్టి ప్రాజెక్టు దేశం అంతిలా వున్నాయిగాని, ఈ లాభాలను అందరికి సమానంగా పంచేవిగా మాత్రం లేవు. ఫలితంగా ఒకరాష్ట్రం ఎక్కువ లాభాన్ని పొందడం, ఇంకోరాష్ట్రం వాటిని పొందలేకపోవడం జరుగుతోంది. ఇది మనం నిర్మించదలచుకుంటున్న సోషలిస్టుపద్ధతి సమాజానికి దొహదకారికాదు. అందువల్ల ఈ వ్యవహారాన్నిగూర్చి పునః పరిశీలన జరపవలసివుందని విస్తున్నది. ఈ ప్రాజెక్టుల వల్ల కలిగే లాభాలు దేశంలో అన్ని రాష్ట్రాలు సమంగా అనుభవించగల్గేటట్లుగా అని ఆలోచించాలి. నీటివనరుల విషయంలో అంతి సాధ్యం కాకపోయినా, విద్యుత్ శక్తి విషయంలో ఈ సమవిభాగం సుసాధ్యం కావచ్చు.

2 వ కాలం చూడుడు

సంపాదకునకు లేఖలు

గుంటూరులో స్టేడియం

ఆర్యా, గుంటూరులో "స్టేడియము" నిర్మించవలె నని ఎన్నాళ్లో నుండియో విద్యార్థులు కోరుచున్నారు. ఈ విషయములో విద్యాశాఖామాత్యులు గుంటూరు వచ్చినప్పుడు, తెలియజెయ్యడమైనది. కాని వారు ఈ విషయంగూర్చి పట్టించుకొన్నట్లు కన్పించుట లేదు. ఆంధ్రదేశమంతట మధ్యలో నున్న గుంటూరులో ప్రభుత్వమువారు స్టేడియము నిర్మించుట అత్యవసరము. దాదాపు 10, 15 వేలమంది విద్యార్థులు గలగుంటూరు నగరములో, స్టేడియము లేకపోవటం శోచనీయం.

ఈ విషయంలో ఆంధ్ర శాసనసభ్యులు, విద్యార్థులు "స్టేడియము" యొక్క అవశ్యకతను ప్రభుత్వమునకు తెరుకపరచగలరని ఆశిస్తున్నాను.

— ఎన్. ఎస్. ఆర్. చౌదరి,
రాష్ట్ర విద్యార్థి సమ్మేళనం,
ఆర్గనైజర్.

* * *

విద్యార్థి సమ్మేళనము

ఆర్యా, కృషికార్ లోక్ పార్టీ కాంగ్రెసులో చేరినది. కనుక ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సమ్మేళనం విద్యార్థి కాంగ్రెసులో చేరిపోతుందని కొందరు ప్రచారం చేస్తున్నట్లు వాకు తెలియవచ్చింది. ప్రభుత్వ విద్యావిధానం నచ్చనందువల్లనే మేము విద్యార్థి కాంగ్రెసునుండి విడిపోయి, సమ్మేళనం స్థాపించడం జరిగింది. వాటికీ నేటికీ ప్రభుత్వ విద్యావిధానం మారలేదు. అందువల్ల కాంగ్రెసును బలపరచే విద్యార్థి కాంగ్రెసులో విద్యార్థి సమ్మేళన కలవదు. ఇది రాజకీయాల ప్రమేయం లేకుండా స్వతంత్ర విద్యార్థి సంఘంగానే వ్యవహరిస్తుంది.

— ఎన్. ఎస్. ఆర్. చౌదరి,
(ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సమ్మేళన నిర్వాహకుడు) మద్రాసు.

దేశవ్యాప్తంగా జరగాల్సిన హర్తాల్

వాయిదావేయ నిర్ణయం

పూనా, ఆగస్టు 18: రేపు దేశం అంతటా సత్యాగ్రహం జరగాలని లోగడ ఇచ్చిన ఆదేశాన్ని గోవా విమోచన సంఘం ఉపసంహరించుకున్నది.

జిందా తిలిస్మత్

(ZINDA TILISMATH)

తలనొప్పి, పంటినొప్పి, దగ్గు, జలుబు, పడిసెము, చలిజ్వరము, కలరా, కడుపునొప్పులు మొదలగు అన్నివిధములైన శరీర సంబంధమయిన బాధలకు దివ్యమైన ఔషధము,

ఒక సీసా మీవద్ద వున్నదంటే
ఒక డాక్టరు మీవద్ద వున్నట్లే

అన్నిచోట్ల దొరకును లేదా మాకు వ్రాయండి.

KARKHANA ZINDA TILISMATH,
P. O. Zinda Tilismath, Hyderabad-Dn.
ఫోన్: No. 5574 (A. A.) తంతి: "TILISMATH"

పిసీ నటి రాజనులోదన అనుభవం!
"డ్రాలీ మస్క్ సబ్బు, సువాసన గలది
డ్రాలీ టాల్కం ఉత్సాహపిస్తుంది".
పి. ఆర్. సుశీల

ఆంధ్రఏ జెంట్లు: మెసర్సు పి.ఆర్. ట్రేడ్ ఏజ

రైళ్ల రాకపోకలు

(ఏప్రిల్ 1 వ తేదీనుండి)

	బయలేరే వేళ	వచ్చే వేళ
సెంట్రల్		
కలకత్తా మెయిలు	రా. 8-10	ఉ.7-20
గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్	ఉ.10-25	సా. 5-0
విశాఖపట్నం ప్యాసింజరు	ఉ.7-5	రా.8-15
పూరి ప్యాసింజరు	రా.7-20	ఉ. 9-0
విశాఖ పార్సిల్ ప్యాసింజరు (3 వ తరగతి)	రా.11	ఉ.5-10
బొంబాయి మెయిలు	రా.9-0	ఉ.5-55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.7-30	రా.7-5
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9-10	సా. 8-10
రేణిగుంట ప్యాసింజరు	సా. 5-46	ఉ. 9-46
డిటో		రా. 9-10
అర్కోణం ప్యాసింజరు	సా. 6-45	
" "	ఉ. 7-45	ఉ. 7-47
" "	మ. 1-58	సా. 4-20
బెంగుళూరు మెయిలు	రా.8-45	ఉ.6-29
బెంగుళూరుఎక్స్‌ప్రెస్	మ.12-30	మ.3-0
బెంగుళూరుప్యాసింజరు	ఉ.6-0	రా8-20
బెంగుళూరుప్యాసింజరు	రా.9-5	ఉ.5-0
జోలార్పేట ప్యాసింజరు	ఉ. 11-20	మ. 1-15
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	సా.5-40	ఉ.8-20
మెంగ్లూరుఎక్స్‌ప్రెస్	రా.7-55	ఉ7-15
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.8-20	ఉ.6-30
జనతాఎక్స్‌ప్రెస్ (3వతరగతిమాత్రం)		
మదరాసు బొంబాయి మధ్య వారానికి రెండుమార్లు సెంట్రల్ నుండి మంగళ శనివారములలో మధ్యాహ్నం 1-50 కి బయలేరుతుంది. సోమ, గురువారములో మ. 8-25 రాక.		
మదరాసు విజయవాడ జనతా		
ప్రతిరోజు ఉదయం	9-0	బయలేరడం సా. 7-15 గం. రాక. ఈబండే
వారానికి మూడు రోజులు సోమ, బుధ, శుక్రవారములలో ఢిల్లీదాకా వెళ్లగలదు.		
ఎగ్మూరు (మెయిన్ లైను)		
మెంగోట ప్యాసింజరు	ఉ.8-0	సా6.45
ఇండోసిలోన్ ఎక్స్‌ప్రెస్	రా. 8-0	ఉ.7-25
తిరువేంద్రం ప్యాసింజరు	రా. 8-40	ఉ. 5-25
విరుధనగరు ప్యాసింజరు	రా. 10-5	ఉ. 5-5
కడలూరు ప్యాసింజరు	మ. 3-45	ఉ 11-25
ఎగ్మూరు (కార్డులైను)		
పునుమాటి ప్యాసింజరు	ఉ. 10-35	సా. 2-25
[illegible]	రా. 8-20	ఉ. 6-10
[illegible]	రా.7-30	ఉ.7-0
[illegible]	రా. 9-40	ఉ. 5-50
[illegible]వరం ప్యా	ఉ.6-25	రా.8-20
"	సా. 5-35	ఉ. 9-52
"	సా. 6-01	ఉ. 9-22

ట్యూబులలో ఎందుకు



పీసాలలో కాకుండాను
? దినుసులుపరిశుద్ధము గాను చురుకుగాను ఉండును.
? మచినము కాజాలవు.
? పలుసినంత తీసికొన పిలగుటచే ఆటి వచ్చుట రూడి.

[illegible] పెప్పులు గుండె [illegible]లకు
[illegible] వారి వస్తువు
[illegible]ఫీసు : [illegible], మద్రాసు.

[illegible]ESSION
[illegible]timagnetic [illegible]elled movement Bright [illegible]hrome Case Small Size Swiss Made Price Rs. 25/- Rolled Gold 15 Rubies fitted Rs. 35/- only
Size 10½
No.72
Waterproof, Shockproof Antimagnetic Stainless Steel 15 Jewels 40/- 17 Jewels 45/-
Size 10½
Railway Time keeper Pocket Watch Shining Case Plani dial 13/- Redium dial 15/-
PRIMA WATCH CO.
PO.BOX NO.983, CALCUTTA-1



జూలై 23 వ తేదీ మొదలు ఆగస్టు 6 వ తేదీవరకు పశ్చిమ గోదావరిజిల్లా యువజన శిక్షకుల శిక్షణము నిర్వహింపబడినది. స్నాతకోత్సవమునకు జిల్లా విద్యాధికారి శ్రీ ఎ. సీతారామమూర్తిగారు అధ్యక్షత వహించారు.

పోర్చుగీసు వలసలఉనికి ప్రస్తుత స్థితులకు విరుద్ధం

నెహ్రూ విధానాన్ని ప్రశంసిస్తూ జర్మనీ పత్రిక వ్యాఖ్య

బాన్, ఆగస్టు 17: భారతదేశంలో ఇంకా పోర్చుగీసు స్థావరాలుండడం వర్తమాన పరిస్థితులకు విరుద్ధంఅనీ, బ్రిటన్, ఫ్రాన్సు ఆదేశంనుంచి వెళ్లిపోయిన తర్వాతి, తాము మాత్రం అక్కడవుండడం అసంభవమని పోర్చుగల్ గుర్తించాలని స్వతంత్రపత్రిక ఫ్రాంక్‌ఫర్టర్ న్యూస్‌ప్రెస్ నేడొక సంపాదకీయంలో హెచ్చరించింది, వుండడానికి వీలుగాని వలసలనుండి వైదొలగడం ఉత్తమమని బ్రిటన్‌చూపిన మార్గాన్ని ఇతర సామ్రాజ్యదేశాలు గ్రహింపలేకపోవడం శోచనీయం అని ఈ పత్రిక వ్రాసింది.

ప్రపంచవ్యాప్తమైన వర్ణయుద్ధాన్ని నివారించడానికి బ్రిటన్‌చూపిన మార్గం ఒక్కటే అనుసరణీయం అని వ్రాస్తూ, సత్యాగ్రహులను నిరోధించడం పోర్చుగల్‌కు తప్పనిసరి అయిందని వ్యాఖ్యానించింది.

పోర్చుగీసు సైనికుల అకృత్యాలు అమానుషంగానేగాక అవివేక జనితంగా ఉన్నవని యుగోస్లావియా పత్రిక ఆగస్టు 15 సంఘటనలపై వ్యాఖ్యానించింది. ప్రపంచ ప్రజాభిప్రాయం ఈ అజాగరిక, కిరాతకచర్యలను హర్షించదని బోర్సా హెచ్చరించింది.

"గోవా సరిహద్దులను దాటిన సత్యాగ్రహులవల్ల పోర్చుగీసువారికి కలగగల ప్రమాదం ఏమీలేదు" అని యీపత్రిక ఉద్ఘాటించింది.

సింహళపత్రిక హెచ్చరిక

సింహళ పత్రిక 'సిలోన్ అబ్జర్వర్' బాండుంగ్ సమావేశంలో పాల్గొన్న రాజ్యాలు వెంటనే చర్యతీసుకోవాలని హెచ్చరించింది. "ఆసియాలో వలస విధానాన్ని అంతమొందిస్తామని బాండుంగ్ సభ చేసిన తీర్మానాన్ని ఆచరణలో పెట్టవలసిన సమయం వచ్చింది. పోర్చుగీసువారు భారతదేశంనుంచి వెళ్లిపోవలసిందే. ఏవిధంగా చూచినా భారతదేశంలో యీ పోర్చుగీసు వలసలుండడానికివీల్లేదు. ప్రధానమంత్రి నెహ్రూ బలప్రయోగం చేయనన్నారు. అంతేగాదు. సత్యాగ్రహులు ఏవిధమైన అయుధాలు తీసుకువెళ్ళకుండా చేసింది భారతప్రభుత్వం. బొంబాయిలో పోర్చుగీసు ప్రతికూల ప్రదర్శనాలను అదుపులో పెట్టడానికి కాల్పులను కూడా చేయవలసి వచ్చింది." అని ఈ పత్రిక నెహ్రూ విధానాన్ని ప్రశంసిస్తూ వ్రాసింది.

కొలంబో రేవులో ఒక పోర్చుగీసు యుద్ధనౌక చేయరాని పనిచేసింది. రేవులో జలకాంత అనే భారతీయనౌక స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని త్రివర్ణపతాకాలతో అలంకరించుకొనివుండగా పోర్చుగీసునౌక ఇదిసహింపలేక అంతమముందు ఎగురవేస్తున్న సింహపతాకను దించివేసి పోర్చుగల్ పతాకను ఎగురవేసింది. ఇది నౌకా సంప్రదాయానికి విరుద్ధం. ఒకసారి అతిథి దేశపతాకను ఎగురవేసిన తర్వాత, ఆదేశం రేవును వదిలివెళ్లే వరకూ ఆ పతాకను దించరాదు. పోర్చుగల్‌నౌక ప్రవర్తన సింహళ దేశానికి అమర్యాదకరంగావుంది. సింహళ నౌకావర్గాలు పోర్చుగల్ యుద్ధనౌక చర్యపట్ల సింహళ రాజకీయ, నౌకా వర్గాలు తీవ్ర ఆగ్రహం వెల్లడించినవి.

నూతన వధూవరుల ప్రాయోపవేశం

బ్రిటన్‌లోని పోర్చుగల్ రాయబారి కార్యాలయంముందు కొత్తగా వివాహం చేసుకొన్న యువతీ యువకులు లిడ్డరు ఆగస్టు 16 కాల్పులకు అనుమతి తెల్పడానికి ప్రాయోపవేశం ప్రారంభించారు. యువతి రుబ్బన్ సౌతెం. వయస్సు 22 సంవత్సరాలు యువకుడు డి. కె. సౌతెం వయస్సు 24 సంవత్సరాలు.

గ్రామస్థులపై కాల్పులు

బెల్గాం, ఆగస్టు 17: సత్యాగ్రహులతో సహకరించారనేనెపంతో పోర్చుగీసు సైనికులు హీరేపస్ అనే గ్రామంలోని ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ గ్రామం సవోలీ సరిహద్దుకు అర్ధమైలు లోపల ఉంది. సత్యాగ్రహులు యీ గ్రామంలో ఏడున్నర గంటలున్నారు. ఆసమయంలో అక్కడ మరొకరి అధికారం సాగలేదు. ఈ గ్రామంలో భారతపతాక ప్రతిష్ఠాపన, స్వాతంత్ర్య ప్రమాణ స్వీకారం జరిగింది. ఇక్కడ్నుంచి రెండుమైళ్ళ దూరంలో ఉన్న ఇబ్రహీంపూర్‌కు వెళుతూ ఉండగా పోర్చుగీసు సైనికులు ఎదురై సత్యాగ్రహులను కొట్టి సరిహద్దు ఇవతల పారవేశారు. ఇబ్రహీంపూర్ ప్రజలు త్రివర్ణ పతాకను ప్రతిష్ఠించి స్వాతంత్ర్యం ప్రకటించారు. అయితే ఆగస్టు 16-న ఈ గ్రామస్థులపై కూడా పోర్చుగీసు సైనికులు కాల్పులు జరిపారు.

కర్నూలులో గోవా వీరులకు జోహార్లు

కర్నూలు, ఆగస్టు 18: గోవా విమోచనోద్యమంలో మరణించిన అమర వీరుల స్మారకార్థం ఇవాళ్ళ ఈ పట్టణంలో హర్తాళ్ జరిగింది. విద్యార్థులు బడికిపోలేదు. గోవా ఉద్యమంలో కొంతమంది వీరులు మరణించినందుకు సంతాపం తెలుపుతూ వారి కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తూ విద్యార్థులసభలో తీర్మానించారు. ఊరేగింపు కూడా జరిగింది.

కర్నూలు, ఆగస్టు 18: రాష్ట్రపతి రాక గౌరవార్థమై ఈ పట్టణంలోని పాఠశాలలకు ఈవేళ సెలవుఇచ్చారు.

నిషిద్ధ ఆయుధ ప్రయోగం

న్యూఢిల్లీ, ఆగస్టు17: మొన్న గోవాలో పోర్చుగీసు పోలీసులు నిరాయుధ భారత సత్యాగ్రహులపై కాల్పులకు ప్రపంచముంతా నిషేధించిన తుపాకి గుళ్లను ఉపయోగించారని డాక్టర్ లంక సుందరం ఇవ్వాళ ఇక్కడ తెలియచేశారు.

డాక్టర్ సుందరం స్వాతంత్ర్యోత్సవంనాడు గోవాసరిహద్దున బండాలో జరిగిన కాల్పులను స్వయంగా చూశారు. మామూలు తుపాకిగుళ్లతోపాటు ఈగుళ్లనుకూడా వాళ్లు ఉపయోగించారట. ఇది చాలా తీవ్రమయిన విషయమనీ, ఇంకా దర్యాప్తు జరగాలనీ ఆయనన్నారు.

ఈ డంపుం గుళ్లు జినీవా కట్టడి ద్వారా నిషేధింపబడినవి, క్రింటికి యుద్ధంలో పాల్గొన్న దేశాలన్నీ ఆకట్టడిని పాటించాయి. ఈ గుళ్లు అమానుషమైన ఫలితాలనిస్తాయి.

లిస్బన్‌కు అంత్య సందేశ మివ్వాలి

భారత ప్రభుత్వానికి శ్రీ గోపాలన్ సూచన

నాగపూరు, ఆగస్టు 17: ఒక గడువు నిర్ణయించి, ఆ గడువులోపల గోవా సమస్యపై పోర్చుగీస్ పాలకులు శాంతియుతి పరిష్కారానికి రావాలని ఆశిస్తూ) భారతి ప్రభుత్వం అంత్య సందేశం ఇవ్వాలని పార్లమెంటు కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ ఎ.కే. గోపాలన్ హెచ్చరిస్తున్నారు. మధ్యప్రదేశ్ కమ్యూనిస్టు పక్షం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ శ్రీ గోపాలక్ ఇలా అన్నారు: "పోర్చుగీస్ పాలకులు శాంతియుతి పరిష్కారానికి సమ్మతించకపోయినట్లయితే, సైనిక చర్యకుగాని, పోలీసు చర్యకు గాని భారతి ప్రభుత్వం సిద్ధపడి, గోవా విముక్తి సాధించాలి. పార్లమెంటులోను, ఆగస్టు 15-వ తేదిన బహిరంగ సభలోను గోవావిషయంలో సైనిక చర్యను భారతి ప్రభుత్వం జరపదని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనలు పోర్చుగీస్ పాలకులు మరీ తీవ్రమైన ధోరణిలో అకృత్యాలు సాగించడానికీ, సత్యాగ్రహులు ఉత్సాహం నీరుకారిపోయేట్లు చేయడానికీ మాత్రమే ఉపకరించగలవు. సైనికచర్యగాని, పోలీసుచర్యగాని జరిపినంతి మాత్రాన దాన్ని యుద్ధచర్యగా భావించడానికి వీలు లేదు.

నాల్గువందల సంవత్సరాలక్రితం ఆనాటి దుర్భర పరిస్థితులలో ఒక పాశ్చాత్య దేశం అపహరించిన మన భూభాగంపై భారతప్రభుత్వం తన హక్కులను పునఃస్థాపించుకోడానికి ఉద్దేశించిన చర్యగానే దాన్ని పరిగణించవలసి వుంటుంది."

ముగ్గురుమృతవీరుల అంత్యక్రియలు

పూనాలో వేలాదిప్రజల జోహార్లు

పూనా, ఆగస్టు 17: మొన్న పోర్చుగీస్ పోలీసుల కాల్పులలో మరణించిన సర్దార్ కర్నల్ సింగ్ (లూధియానా), మధుకర్ దామోదర్ చౌదరి (ఉమేశ్ ఖండ్, మధ్యప్రదేశ్), రాజబాహు మహంకాళ్ (ఉజ్జయిని,మధ్యభారత్) అనే ముగ్గురి కళేబరాలకు సమస్త వీర మర్యాదలతో ఇక్కడ అంత్యక్రియలు జరిగినవి. ఊరేగింపులో దాదాపు 25 వేల మంది ప్రజలు పాల్గొన్నారు. నది ఒడ్డున వున్న ఓంకారేశ్వరర్ శ్మశాన వాటికకు ఊరేగింపు చేరడానికి మూడు గంటలు పట్టింది. ఈ ముగ్గురి శవాలను, బొంబాయి కమ్యూనిస్టు నాయకుడు ఎస్. ఎస్. మిరాజ్‌కర్ ఈ మధ్యాహ్నం బెల్గాంనుంచి ఇక్కడికి చేర్చారు. బొంబాయి నగరంలోనూ, పరిసరాలలోనూ నిన్న సాగిన హర్తాళ్ ఫలితంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినందువల్ల, పూనా మేజస్ట్రేటు ఈ ముగ్గురు సత్యాగ్రహుల శవాలను అక్కడికి తీసుకొని వెళ్లకూడదనీ, ఇక్కడ పూనాలోనే దహన క్రియలు జరపాలనీ అఖిలపక్ష గోవా విమోచన సమితిని ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ఆదేశించారు.

విమోచన సమితి కార్యాలయంలో శవాలను ఆరుగంటలసేపు వుంచారు. అప్పుడు వేలాది ప్రజలు మృతవీరుల అంతిమదర్శనం చేసుకొని తమ జోహార్లు అర్పించారు:

అధికార ప్రకటన

భారతదేశంలోకి తిరిగి వెళ్లి నిరాకరించిన ఏడుగురు సత్యాగ్రహులను తాము నిర్బంధించి వుంచినట్లు పోర్చుగీసు అధికారులు నేడు ప్రకటించారు. లేమ సైనికులు చాలా ప్రశాంతంగా ప్రవర్తించినారని, తప్పనిసరి అయి ప్పుడే కాల్పులు చేశారని అధికారులు ప్రపంచానికి తెలుపుతూ ఒక ప్రకటన చేశారు.

సత్యాగ్రహుల విభృంభణ

(1 వ పేజీ తరువాయి)

ఉండడానికి సావంతవాడ వచ్చింది.

వైద్య సహాయం

ఆగస్టు 15 లేదిన గాయపడ్డ సత్యాగ్రహులలో, మరో 30 మందిని, యీ ఉదయం సావంతవాడిలో తాత్కాలికంగా యేర్పాటు చేసిన ఆస్పత్రిలో చేర్చారు. కడచిన 2 రోజులలోనూ, యిక్కడ 200 మందికి చికిత్సచేశారు. చాలామందికి తలమీద గాయాలు తగిలాయి. కొందరికి కాళ్ళు చేయిలు విరిగాయి. 52 మంది బెల్గాం ఆస్పత్రిలో ఉన్నారు. కాసిల్ రాక్ వద్ద సత్యాగ్రహంలో బాగా గాయపడిన 7 గురు సత్యాగ్రహులను యీ వేళ బెల్గాం ఆస్పత్రిలో చేర్చారు. అసలు ఆ యేడుగురు చనిపోయారనే అనుకొన్నారు. ఆస్పత్రిలో చేర్చినప్పటికే వారి స్థితి ప్రమాదకరంగానే ఉన్నట్లు తెలిసింది.

కంకుంచి సత్యాగ్రహవీరులు 530 మంది యీ సాయంత్రం 30 మైళ్లు నడిచి బెల్గాం చేరుకొన్నారు. వీళ్లందరినీ పోర్చుగీసు ముష్కరులు విపరీతంగా కొట్టారు. తమతోపాటు 5 గురు క్షతగాత్రులను తీసుకొనివచ్చారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన అబ్దుల్రహమాన్ ఫరూకీ నాయకత్వాన బయలుదేరిన 500 మంది సత్యాగ్రహులజట్టు, గోవాసరిహద్దుదాటిలోపల ప్రవేశించి, ఒకచోట పోర్చుగీసు పతాకాన్ని తీసివేసి భారత పతాకను ప్రతిష్ఠించడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో ఒక పోర్చుగీసు శిపాయి, మూడు సార్లు తుపాకి కాల్చాడు. మరొక శిపాయి దెబ్బలు కొట్టడం సాగించాడు ఇద్దరు స్త్రీలకు లెంపలువాయించి క్రిందపడత్రోశారు. ఆ యిద్దరుస్త్రీలను హింసించకుండా మిగతా వాళ్ళు అడ్డంపోయి వాళ్లిద్దరిని కాపాడారు కొంతసేపైన తర్వాత, మరొక పటాలంవచ్చి, వాలంటీర్లందరినీ దగ్గరలోఉన్న పోలీసుస్టేషన్‌కు తీసుకొనిపోయి, రాత్రిఎనిమిదిగంటల దాకా కాలు కదల్చడానికి వీలులేని పరిస్థితిలో నిలువబెట్టి ఉంచారు. అతర్వాత, సత్యాగ్రహులవద్దఉన్నవన్నీలాగుకొని, వందమందికి గూడా చాలని ఒక చిన్న గదిలో 500 మందిని ఉంచారు. అర్ధరాత్రి సమయానికి సత్యాగ్రహులు తలుపులు తీయమనికేకలు పెట్టగా తలుపు తీశారు అప్పటికే 25 మంది కృపాలేకుండా పోయింది. ఎవరికీ నీళ్లు కూడా యివ్వలేదు. మరునాడు అందరినీ వరుసగా నిలబెట్టి, విపరీతంగాకొట్టి గోవా సరిహద్దు యువతలకు సెట్టివేశారు అని పూనా కళాశాల విద్యార్థి మీనామే అను నతడు చెప్పాడు.

ఏడాది పసిబిడ్డతో తిరిఖోల్‌వద్ద సత్యాగ్రహం చేయడానికి వెళ్లిన నాగపూరు నివాసి శ్రీమతి శాంతారావు గూడా యివాళ బెల్గాంవచ్చింది. పోలీసులు ఉపయోగించి బాష్పవాయువు వల్ల ప్రయోగించిన దెబ్బలవల్ల యీమె బాధపడుతున్నది.

ఈలోగా గోవా సరిహద్దుల నుంచి తిరిగి వచ్చిన సత్యాగ్రహులతో బెల్గాం స్టేషన్ కిటకిట లాడిపోతున్నది. సావంతవాడనుంచి 600 మంది ఇవాళ వచ్చారు మరో 500 మంది యీ రాత్రికి వస్తున్నారు. మళ్ళీ గోవాలోకి వెళ్లడంకోసం ఉత్తర్వులు నిరీక్షిస్తు వీరందరూ అక్కడ ఉన్నారు. కాని తిరిగి వచ్చివేయమని ఉత్తర్వులు రావడంతో యిళ్లికు తిరిగి వెడుతున్నారు. రైల్వే అధికారులు, యింతవరకూ 800 మందిని వారి-వారి స్వస్థలాలకు పంపించివేశారు.

గోవాపై ఆర్థిక దిగ్బంధం?

న్యూఢిల్లీ, ఆగస్టు 17: శాంతియుత పద్ధతులలో గోవాకు విమోచనం కల్పించాలనే విధానానికి భంగంలేకుండా, భారతప్రభుత్వం, అదనంగా కొన్ని చర్యలు తీసుకోబోతున్నదని, యీ విషయంలో ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రానున్నదని తెలియవచ్చింది

ఈ చర్య లేమిటో యింకమీద్దంగా తెలియలేదు. బహుశః పోర్చుగీసు స్థావరాలకు, భారత సమాఖ్యప్రాంతాలకు మధ్యవర్తక వాణిజ్యాలకు సంబంధించి ఉండవచ్చు. గోవా విమోచనకు అదనంగా తీసుకోదలచిన చర్యలనుగురించి, ఉన్నతస్థాయిలో చర్చలు జరిగినట్లు తెలిసింది.

పోర్చుగీసుల కిరాతక కృత్యాలపట్ల, దేశమంతటా ప్రజ్వరిల్లిన క్రోధాగ్నికొంతమటుకైనా ఉపశమింప చేయాలంటే, కనీసం పోర్చుగీసు స్థావరాలపై ఆర్థిక దిగ్బంధంలాంటి చర్యలు తీసుకోవాలి అని యిక్కడి రాజకీయ అభిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

తంతి వార్తల రద్దీ

బెల్గాం, ఆగస్టు 18: గోవా సత్యాగ్రహోద్యమం ప్రారంభంకావడానికి రెండురోజులు ముందునుంచీ సరిహద్దున ఉన్న బాండా, పావంత్వాడీ టెలిగ్రాఫ్ కార్యాలయాల్లో టెలిగ్రాంల రద్దీ చాలా ఎక్కువైంది. ఆగస్టు 13 నుంచి 17 వరకూ దాదాపు లక్షాయాభై వేల మాటలను, 450 టెలిగ్రాముల్లో యీ రెండు కార్యాలయాలు పంపినవి. మామూలు టెలిగ్రాముల్లో కూడా నూటికి 30 వంతుల పెరుగుదల కన్పించింది.

19-8-55 నుండి ప్రారంభం

వెలింగ్‌టన్....మద్రాసు.
ఈ యేటి అద్భుత చిత్ర రాజము
ప్యారా దుష్మన్ (హిందీ)
• భగవాన్ • నదీరా • జైరాజ్
సంగీతం: నిస్సార్.
నేటి నుండి 8 ఆటలు.
మ॥ 3-15; సా॥ 6-30; రా॥ 9-30.

విడుదల తేదీకై ఎదురు చూడండి!

RAJKAMAL Presents IN Glorious TECHNICOLOR
Its Rajkamal
DIRECTED BY V. SHANTARAM
JHANAK JHANAK PAYAL BAAJE
starring
SANDHYA
GOPI KRISHNA
BHAGWAN
KESHAV RAO DATE
MADANPURI
MANORAMA

దక్షిణ ఇండియా డిస్ట్రిబ్యూటర్లు:
అలంకార చిత్ర లిమిటెడ్, బెంగుళూరు-2
ఆంధ్ర సర్ డిస్ట్రిబ్యూటర్:
విజయ పిక్చర్స్, విజయవాడ

3 వ ఘనమైన వారం
మద్రాసు ... అశోక్ లో

ప్రతిదినం మ॥ 3, సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు
రు. 2-8-0, & రు. 1-14-0 లకు ఉదయం 9 నుండి 12 గంటలవరకూ,
మరియు ఆటలవేళలలో అడ్వాన్సు బుక్కింగు జరుగుతుంది.
పెద్దతరగతులవారికి, సామాన్య ప్రజలకు ఆనందాన్ని సమకూర్చే ఒక సాహసకృత్యాల ఉత్తమ చిత్ర రాజం.
ఫిల్మ్‌స్థాన్ వారి
★ మునిజీ ★
తారాగణం:
నళినీ జయవంత్ * దేవ్ ఆనంద్
నిరూపరాయ్, ప్రాణ్, అమిత, ఎస్. ఎల్. పూరి.
సంగీతం: ఎస్. డి. బర్మన్ * దర్శకత్వం: సుభోధ్ ముఖర్జీ.
పాటలు: సహీర్ లూధియాన్వీ & శైలేంద్ర.
ఫిల్మ్‌స్థాన్ వారి విడుదల



అపాయము
... పనిచేయునపుడు కండ్లకు కలుగును!
మీ బిడ్డ కండ్లను మీరు రక్షించవలెను.
వాటిని ఆ బిడ్డ జీవితాంతము ఉపయోగించుకొనవలెను. గుడ్డి వెలుతురు వాటికి శ్రమను కల్గించి శాశ్వతపు హానిని చేకూర్చును.
ఫిలిప్స్ ఫ్లోరసెంట్ దీపములతో అన్నిటి కంటె చల్లని ప్రకాశమైన వెలుతురు మీకు లభించును. ఖర్చు తగ్గును.
ఎందుకంటే, ఫిలిప్స్ ఫ్లోరసెంట్ దీపములు (ఒకే పరిమాణపు విద్యుచ్ఛక్తికి) సాధారణ దీపములకన్న మూడింతల వెలుగును ఇచ్చును. ఎంతో కాలము మన్నుతాయి. ఈ నూతనదీపాలను ఉపయోగించడం ప్రారంభించండి.



ఫిలిప్స్ ఫ్లోరసెంట్ దీపములు & ఫిట్టింగులు

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press. 6&7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad